అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరుడే ప్రపంచంలో అత్యంత సంపన్న వంతమైన దేవుడుగా కీర్తిగడిస్తున్నాడు. ఏడాదికేడాది స్వామివారికి భక్తులు మొక్కుబడులుగా సమర్పించే హుండీ కానుకల ఆదాయం అంతకంతకూ రెట్టింపవుతోంది. ఇందుకు తాజా నిదర్శనంగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రవేశపెట్టి ఆమోదించిన 2024-25 వార్షిబడ్జెట్ అంచనా 5,141.74కోట్ల రూపాయలు కావడం విశేషం. ఇందులో ప్రపంచం నలుమూలల నుండి ఇష్టదైవమ్ దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్ల రూపాయలు అంచనా వేశారు. స్వామివారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేకప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే



150కోట్లు, కల్యాణమండపాల అద్దెరూపంలో 147కోట్ల రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో ,ఇతరత్రా రూపేణా 129కోట్ల రూపాయలుగా ఆదాయం చేకూరుతుంది. వివిధ బ్యాంకుల్లో నగదు,నగలు రూపంలో డిపాజిట్‌లపై వడ్డీ, హుండీ కానుకల ఆదాయంపైనే టిటిడి వార్షిక బడ్జెట్ రూపొందించడం పరిపాటిగా వస్తోంది. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపు స్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరింది. ఇక 2022-23 ఆర్థికసంవత్సరానికి 4,385.25 కోట్లు రూపాయల అంచనాతో వార్షిక బడ్జెట్ రూపొందించారు. ఇందులో కూడా హుండీద్వారా కానుకల రూపంలో 1,613కోట్లు ఆదాయం లభించింది. ఇలా వరుసగా 2021-22 ఏడాదికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి 2,937.82కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.ఇందులో ఆ ఏడాది హుండీ కానుకల ద్వారా 1,351 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరుతుందని గణాంకాలు రూపంలో ఆశించారు. అయితే కరోనా ప్రభావంతో టిటిడికి ప్రధాన ఆదాయవనరుగా ఉన్న శ్రీవారి హుండీ ఆదాయం కేవలం 731 కోట్ల రూపాయలు మాత్రమే లభించింది. 2020-21 బడ్జెట్ అంచనాలకు సుమారు 620కోట్ల రూపాయలు హుండీ ఆదాయం మాత్రం తగ్గిపోయింది. 2019-20 వార్షిక బడ్జెట్ రూపకల్పన అంచనాలు 3,116.25కోట్ల రూపాయలు కాగా ఊహించినదానికంటే ఆదాయం అధికంగానే చేకూరింది. 2020 మార్చి వరకు ఆర్థికసవంవత్సరంలో టిటిడి వార్షిక బడ్జెట్ ఆదాయం 3,243.18కోట్ల రూపాయలు రావడం రికార్డుసృష్టించింది.ఇలా వరుసగా గత నాలుగేళ్ళ వార్షిక బడ్జెట్‌లో అంతకంతకూ శ్రీవారి ఆదాయం గణనీయంగా రెట్టింపవుతూ వస్తోంది. గత రెండేళ్ళకాలంగా హుండీ ఆదాయం ప్రతినెలా సరాసరి 120కోట్ల రూపాయలకుపైగానే చేకూరుతోంది. గత రెండేళ్ళుగా టిటిడి అధికారులు కూడా అదనంగా ఆదాయమార్గాలు అన్వేషించి వినూత్నంగా శ్రీవారి నిత్యకైంకర్యాలకు ,సేవలకు వినియోగించిన పుష్పాలతో అగరబత్తీలు తయారుచేసి విక్రయాలు చేయడం, డ్రైఫ్లవర్స్‌తో వివిధ రకాల దేవుని ఫోటోఫ్రేమ్‌లు, కీచైన్లు, వంటివి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గోవుల నుంచి వచ్చే పంచగవ్యాలతో పలు రకాల గృహోపకర వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు మార్కెట్లోకి తీసుకువచ్చి ఆదాయం సముపార్జన దిశగా కూడా కొత్త పుంతలు తొక్కింది.

## చంద్రబాబు కుట్రలు ఫలించవు : వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్రలో సిద్ధం సభకు ఊహించని రెస్పాన్స్ వచ్చిందని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం అయిన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మరో మూడు సభలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఏలూరు,అనంతపురంతో పాటు నెల్లూరు లేదా ఒంగోలులో ఇంకోసభ ఉంటుందన్నారు. సీఎంజగన్ కార్యకర్తలను స్వయంగా కలిసి ఎన్నికల సిద్ధం చేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ అనేది సీఎం జగన్‌కి రెండు కళ్ల లాంటివి. గడిచిన ఐదేళ్లలో మా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు. చంద్రబాబు విజన్ కేవలం తన వారిని అభివృద్ధి చేసుకోవటమేఅంటూ వైవీ దుయ్యబట్టారు. అమరావతి అభివృద్ధి తప్ప రాష్ట్ర ప్రజలతో సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. కచ్చితంగా మూడు రాజ్యసభ సీట్లను కైవసం చేసుకుంటాం. చంద్రబాబు చేసే కుట్రలుఫలించవు. మా ఎమ్మెల్యేలంతా మావైపే ఉన్నారు. అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ రాజధాని డిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో డిజిటల్ క్లాస్ రూమ్ థీమ్‌తో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా తీర్చిదిద్దిన శకటం పలువురిని ఆకట్టుకుందని తెలిపింది. దేశంలోని 28 రాష్ట్రాల శకటాలు పరేడ్‌లో పాల్గొనగా పీపుల్స్ ఛాయిస్ విభాగంలో రాష్ట్ర విద్యాశాఖ శకటానికి ఈ అవార్డు లభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. పీపుల్స్ ఛాయిస్ విభాగంలోలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వరుసగా గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వచ్చినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు, వినూత్న పథకాలను తీసుకు రావడం, ప్రభుత్వబడుల్లో చదివే విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యాబోధన అందించేలా చేస్తున్న



ప్రయత్నాలు డిజిటల్ బోధనలో భాగంగా 62 వలే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్‌స స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయడం, ఇంగ్లీష్ ల్యాబ్‌లు, బైలింగువల్ టెక్స్ బుక్స్ ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, టోఫెల్(ప్రైమరీ జూనియర్ సీనియర్) సర్టిఫికేషన్ సీబీఎస్ఈ ఐబీ తో సిలబస్ అనుసంధానం, 8వ తరగతి విద్యార్థులు, బోధించే ఉపాధ్యాయులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేయడం, మనబడి నాడు-నేడు తో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వం స్కూళ్లను తీర్చిదిద్దడం వంటి అంశాలు ఆహుతులను విపరీతంగా ఆకట్టు కున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇవే గాక విద్యా రంగంలో జగనన్న అమ్మఒడి, జగనన్న, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన, 3వ తరగతి నుండే సబ్జెక్ట టీచర్ కాన్సెప్ట్ వంటి విభిన్నమైన విద్యా కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా మారాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. చదువులే పిల్లలకు తాము ఇవ్వగలిగిన ఏకైక ఆస్తి అని విశ్వసించిన సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందుకను గుణంగా కేవలం. విద్యారంగ సంస్కరణలపై మాత్రమే ఈ 56 నెలల్లో రూ.73,417 కోట్లు ఖర్చు స్థాయిలో తృతీయ బహుమతి రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సిఎం



### వైఎస్సార్సీకి మిగిలింది 71 రోజులే!

### ప్రభుత్వంపై 15,046 కోర్టు ధిక్కరణ కేసులు, 30వేల రిట్ పిటిషన్లపై ఏం సమాధానం చెబుతారు?

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజం

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్‌రెడ్డి ప్రజాధనంతో తన దురుద్దేశాలు, రాజకీయ కక్షసాధింపులు నెరవేర్చుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. పలు సందర్భాల్లో న్యాయస్థానాలు చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని తెలిపారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయాలన్న దురుద్దేశ్యంతోనే జగన్ ప్రభుత్వం ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులోఆయన బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. ఒకే కేసులో ముద్దాయిలైన ఇద్దరిలో న్యాయస్థానంలో ఒకరికి లభించిన మినహాయింపు, మరో వ్యకికి లభిస్తుందనే చిన్న విషయం ఈ ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. తమ అధినేత చంద్రబాబుపై పెట్టినకేసులు, చేసిన ఆరోపణల్లో ఒక్కదాన్నైనా జగన్ నిరూపించగలిగారా? అని నిలదీశారు. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ప్రభుత్వం ముద్దాయిగా పేర్కొన్న మాజీ మంత్రి నారాయణకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుని ఆశ్రయిస్తే, ఆ అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. మరలా ప్రభుత్వం తాజాగా చంద్రబాబునాయుడి ముందస్తు బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కిందన్నారు. కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును తన కక్షసాధింపుల కోసం న్యాయస్థానాల్లో దుర్వినియోగం చేయటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. తనకు ఉన్న అధికారం, డబ్బుతో జగన్‌రెడ్డి సాగిస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలనే కాకుండా, ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అన్నివర్గాల్లోని ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపడం మరో రకమైన దుర్మార్గమన్నారు. ఈ నాలుగున్నరేళ్లలోజగన్ రెడ్డి ప్రభుత్వంపై 15,046 కోర్టు ధిక్కరణ కేసులు నమోదైతే, 30వేల రిట్‌పిటిషన్లు వేయబడ్డాయన్నారు. వీటన్నింటికీ జగన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతా రని నిలదీశారు. చంద్రబాబును అన్యాయంగా 53 రోజులు జైల్లో బంధించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయటానికి జగన్ రెడ్డి తన పదవిని, అధికారాన్ని వాడుకున్నారని ధ్వజమెత్తారు.

## ఎన్ఆర్ఐ యశస్వికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఆర్ఐ యశస్వికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది.తనపై సీఐడీ ఇచ్చిన లుక్ ఔట్ నోటీసును ఎత్తి వేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసారు. పిటిషనర్‌ను సీఐడీ ఇప్పటికే అరెస్ట్‌చేసి 41ఏ నోటీసు ఇచ్చిన తరువాత లుక్‌ఔట్ నోటీసు కొనసాగించడం ఆర్టికల్ 21కి విరుద్దమని పేర్కొన్నారు. ఈ నోటీసు కారణంగా విదేశాలకు వెళ్లాలంటే పిటిషనర్ ఇబ్బందులుంటాయని, కొట్టి వేయాలని కోర్టును కోరారు. వాదనలు విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం సీఐడీ జారీ చేసిన లుక్‌ఔట్ నోటీసును రద్దు చేస్తూ బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎస్ఆర్ఐ యశస్వికి విదేశాలకు వెళ్లేందుకు అవకాశం లభించినట్లయింది.

# 'నిజం గెలవాలి' పర్యటనలో భువనేశ్వరి

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. గ్రామంలోని కోట వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 10న వెంకటేశ్వరరావు(60) మృతిచెందారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.3లక్షల ఆర్థికసాయం చెక్కును అందించి ధైర్యంచెప్పారు. కార్యక్రమంలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, స్థానిక తెదేపా నాయకులు, పలువురు కార్యకర్తలు, ప్రముఖులు ఉన్నారు.

పర్చూరు:పర్చూరు మండలం చిననందిపాడు గ్రామంలో ముప్వ సింగారావు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. గత ఏడాది అక్టోబర్ 5న సింగారావు(52) గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు సింగారావు చిత్రపటానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సింగారావు కుటుంబ సభ్యులను ఓదార్చి 3 లక్షల ఆర్థిక సాయం చెక్కును భువనేశ్వరి అందించారు.

### గన్నవరం విమానాశ్రయంలో భువనేశ్వరికి ఘనస్వాగతం

**అమరావతి, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరికి మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో పార్టీనేతలు





మంగళవారం చెరుకుపల్లి గ్రామంలో కోట వెంకటేశ్వరరావు కుటుంబానికి చిననందిపాడు గ్రామంలో సింగారావు కుటుంబానికి 3లక్షల ఆర్థికసాయం అందించిన భువనేశ్వరి. చిత్రంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తదితరులు

ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పెద్దఎత్తున తెలుగు మహిళ నేతలు, తదితరులు పాల్గొన్నారు.


VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 16/2023-24/SE-II/EE-I/VMRDA, Dt. 29-01-2024 | Rs.42,25,890/- | 01-02-2024 by 5.10 PM |

For details logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA



FORM NO.14

{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I

DEBTS RECOVERY TRIBUNAL

(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/487/2023 12.12.2023

Union Bank of India (e-Andhra Bank), Madhavadhara Branch, Visakhapatnam

Versus

Smt. Bellana Rajeswari & another.

To

(CD-1) Smt. Bellana Rajeswari, W/o Sri. Gowri Sankar, Flat No. 302, Abels Arcade, Near Lions Cancer Hospital, Seethammadhara, Visakhapatnam.

(CD-2) Sri. Bellana Gowri Sankar, S/o Sri. Bellana Appa Rao, Flat No. 302, Abels Arcade, Near Lions Cancer Hospital, Seethammadhara, Visakhapatnam.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/695/2019 an amount of Rs. 1,24,51,101.75 Ps (Rupees one crore twenty four lakhs fifty one thousand one hundred one and seventy five paisa only) along with pendentallite and future interest @ 8.85% p.a compounded with monthly rests from 12.07.2019 till realization / date of payment and the cost become due against you (Jointly and severally /Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 21.12.2023 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment

(Given under my hand and the seal of the Tribunal, on this day 12th December, 2023)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam



FORM NO.14

{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I

DEBTS RECOVERY TRIBUNAL

(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/449/2023 12.12.2023

Union Bank of India, Andhra University Campus Branch, Visakhapatnam.

Versus

M/s. Impelzone Resources & another.

To

(CD-1) M/s. Impelzone Resources, Rep. by its Prop. Sri. Utkarsh Shelar Suresh, D No. 15-1-36, Flat No. 201, Vinayagar Grand Apartment, Nowroji Road, Maharanipeta, Visakhapatnam.

(CD-2) Smt. Neelambari Utkarsh Shelar, W/o Sri. Utkarsh Shelar Suresh, D No. 15-1-36, Flat No. 201, Vinayagar Grand Apartment, Nowroji Road, Maharanipeta, Visakhapatnam.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/7/2020 an amount of Rs. 1,47,82,676/- (Rupees one crore forty seven lakhs eighty two thousand six hundred and seventy six only) along with pendentallite and future interest @ 11.45% p.a compounded with monthly rests from 02.01.2020 till realization/ date of payment and the cost become due against you (Jointly and severally /Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 21.12.2023 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

6. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.

16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment

(Given under my hand and the seal of the Tribunal, on this day 12th December, 2023)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

## హరేకృష్ణ మూమ్మెంట్, టచ్ స్టోన్ ఛారిటీస్ సంయుక్తంగా సుభోజనం కార్యక్రమం




విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

హరేకృష్ణ మూమ్మెంట్, టచ్ స్టోన్ చారిటీస్ విశాఖ సంయుక్త కార్యక్రమం ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగి సహాయకుల సౌకర్యార్థం సుభోజనం కేజీహెచ్ నందు మంగళవారం ప్రారంభించి 12సంవత్సరాలలో 35లోల భోజనాలను కేజీహెచ్ సుభోజనం ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమం గురించి తెలుసుకున్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని తమ సొంత నిధులతో రోగి సమాయకులకు పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం 500మందికి అతిథులు భోజనం పంపిణీ చేయడం జరిగింది. డా.పి అశోక్‌కుమార్ పర్వేక్షణ అధికారి కేజీహెచ్ రూపాకుల రవికుమార్, ప్రెసిడెంట్ గుయ్యెప్రెవేర్ట్ కల్చరల్ యూత్ అకాడమీ డా. నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ హరేకృష్ణ మూమ్మెంట్ యదురాజాదాస సభ్యులు, శృతిసాగరదాస స్వచ్ఛంద కార్యకర్త పి షణ్ముఖరావు, ఈకార్యక్రమంలో జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ టచ్ స్టోన్ చారిటీస్, హరే కృష్ణ మూమ్మెంట ప్రభుత్వ ఆర్ధిక సహాయం లేకుండా 12సంవత్సరాలు నుంచి మూడుపూటలా రోగి సహాకులకు భోజనం అందించడం ఒక యజ్ఞం లాంటిది కష్టముతో కూడుకున్న పని అ కార్యక్రమం నిర్వహించు చున్న డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ వారిన అభినందించారు. వైద్యసేవల పరంగా పెద్దదిక్కుగా ఉన్న కింగ్ చార్జి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుచున్న రోగుల సహాయకులకు అతి తక్కువ ధరల్లో ఆహారం అందించే సదుద్ధేశ్యంతో సుభోజనం కార్యక్రమం ప్రారంబించారు.

## టిడిపి పూర్వవైభవానికి ప్రతిఒక్కరు సమిష్టిగా కృషిచేయాలి

జగదాంబ, జనవరి 30,ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ పూర్వవైభవానికి ప్రతి ఒక్కరుసమిష్టిగా కృషిచేయాలని తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్ర చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. మంగళవారం విశాఖపార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరిడాక్టర్ చక్రవర్తి జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర ం సాధికార సమితి డైరెక్టర్ తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో 33వ వార్డు నుంచి రామ్‌నగర్‌లో ఉన్న ఆయన అపార్ట్‌మెంట్‌లో కలిసి అయ్యన్నను శాలువాతో సత్కరించి విల్లూరిచినతల్లి చారిటబుల్ ట్రస్ట్ మెమెంటోను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు చేస్తున్న కార్యక్రూలను విఉ్లరి ఆయనకువివరించరు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ఆగడాలను, అకృత్యాలను ప్రజలకువివరించాల్సిన అవసరముందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికాం లోకిరావడం తధ్యమని, ఎటవంటి బెదిరింపుకు, ప్రలోభాలకు లొంగకుండా పారీటనిఅధకారంలోకి తీసుకురావడమేలక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, విశాఖ దక్షిణ నియెజకవర్గం పరిశీలకుడు ఎంవివి ప్రసాద్, జివిఎంసి టిడిపి ఫ్లోర్‌లీడర్ పీలాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.35లక్షలు వసూలు చేసి...

### జిల్లా అధికారులకు బాధితులు ఫిర్యాదు



చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో పలువురు యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి 35లక్షలు వసూలు చేసి మొహం చాటేసుకుంటూ తిరుగుతున్నారని మాకు న్యాయం చేయాలంటూ బాధితులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. చోడవరం పట్టణానికి చెందిన కసిరెడ్డి రమణమూర్తి, మోహన్‌బాబు అన్నదమ్ములు. వీరిలో ఒకరు కానిస్టేబుల్ కాగా, మరొకరు డాక్‌యార్డులో పనిచేస్తున్నాడు. ఉద్యోగాలిప్పిస్తామని యువకుల నుంచి నగదు వసూలు చేసి కొన్నాళ్లుగా ముఖం చాటేశారని బాధితులు విశాఖ కలెక్టరేట్‌లో అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖ కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రమణమూర్తి డాక్ యార్డులో పనిచేస్తున్న మోహన్‌బాబు స్థానిక యువకులకు ఉద్యోగాల పేరుతో ఎరవేశారు. బొబ్బిలి నాయుడు కొట్టాన సూర్యప్రకాష్, సకల వంశీ, బొమ్మిశెట్టి మదన్‌కుమార్, గణేష్, వి.ప్రేమ్‌సాయికుమార్, దోకల మోహన్ తదితరులు 2021లో ఒక్కొక్కరు రూ.3లక్షల నుంచి 5లక్షల వరకు చెల్లించారు. నాటి నుంచి ఇప్పటివరకు ఉద్యోగాలు చూపకపోవడంతో స్పందనలో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. మా అబ్బాయికి ఉద్యోగం ఇప్పిస్తామని రమణమూర్తి మోహన్ ఎంతో నమ్మకంగా చెప్పడంతో రూ.3.5లక్షలు ఇచ్చానని ప్రేమసాయి తండ్రి వి.వెంకటరావు వాపోయారు. బొబ్బిలి నాయుడు మాట్లాడుతూ నాతోపాటు మా బంధువు కొట్టాన సూర్యప్రకాష్ చెరో రూ.5లక్షలు ఇచ్చి మోసపోయినట్టు పేర్కొన్నారు. అనకాపల్లి కలెక్టర్‌కు కూడా నేరుగా ఫిర్యాదు చేయనున్నట్టు బాధితులు ఈ సందర్భంగా తెలియేశారు.

## 19 మంది పాకిస్తాన్ నావికులను రక్షించిన భారత నౌకాదళం

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త



సోమాలియాకు చెందిన సముద్రపు దొంగల ఉచ్చులో చికుక్కున్న పాకిస్తానీ నావికులను భారత నౌకాదలం రక్షించింది. సముద్రపు దొంగలు రెచ్చిపోవడంతో పాకిస్తానీనావికులు వారికి చిక్కారు. దీంతో సమాచారం అందిన భారత నౌకాదళం వారిపై తగిన రీతిలో విరుచుకుపడ్డారు. 36 గంటల వ్యవధిలో రెండు ఆపరేషన్లు చేపట్టి వారికి బయభ్రాంతులకు గురిచేసారు. వారు తోకముడిచి వెనుగిరగడంతో పాకిస్తానీలు సురక్షితంగా బయటపడ్డారు. వీరు సోమవారం చేపల వేటకు వెళ్లిన అల్ నయిామినాకను చుట్టుముట్టిన 11 మంది సముద్రపుదొంగలుగా గుర్తించారు. ఐఎన్ఎస్ సుమిత్రను రంగంలోకి దించి ఆపరేషన్ చేపట్టిన భారతనౌకాదం కొచ్చి తీరానికి 800 మైళ్ల దూరంలో ఆపరేషన్ నీ చేపట్టి వీరిని రక్షించడంలో విజయంసాధించింది.

## ఫ్యాబ్ ఇండియా బిగ్ స్ప్రింగ్‌సేల్స్ ప్రారంభం

జగదాంబ, జనవరి 30, ప్రభాతవార్త

ఫ్యాషన్ ప్రియులకు శుభవార్తనందిస్తూ బిగ్ స్ప్రింగ్ సేల్స్‌తో ముందుకొస్తోంది. ప్రముఖ ఫ్యాషన్ స్టోర్ సంస్థ ఫాబ్‌ఇండియా దశంలోని తమ 350కి పైగా ఉన్నట్లలతోపాటు ఆన్‌లైన్ వేదికగా ఈ బిస్ సింగ్ సీజన్‌ను నడపనున్నట్ల ప్రకటన చేసిందని బిగ్ స్ప్రింగ్ గురించి ఫ్యాబ్ ఇండియా రిటైల్ అధగీక్షుడు అజయ్ కపూర్ చెప్పారు.ఈనెల 9 నుంచి తమ ఫాబ్‌స్టోర్ సంబంధించిన ఫాబ్ ఇండియాయాప్ ద్వారాలేదా ఫాబ్ ఇండియా డాట్‌కామ్‌వెబ్‌సైట్ ద్వారా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిగ్‌స్ప్రింగ్‌లో భాగంగావినియోగదారుకు కావాల్సిన అన్ని ఫ్యాషన్ దుస్తువులను, పలరకాల వస్తువును, విభిన్న ఆకృతులనుఫాయబ్ ఇండియాఅందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వివాహాదిశుభకార్యాలకు, విహారయాత్రకులకువెళ్ళే వారికి అనుగుణంగా పలుఫ్యాషన్‌దుస్తులను తయారుచేసినట్టు తెలిపింది. సంప్రదాయం, సాగసు కలయకకు ప్రాతినిధ్యం వహస్తున్నట్టుగా బిగ్‌స్ప్రింగ్ నిలవనుందని ఫాబ్ ఇండియా స్పష్ట చేసిందన్నారు.


వార్త

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటీలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

జీవీఎంసీ, వీఎంఆర్‌డీఎ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక,
గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016


## పాడేరు ఎస్పీగా ఎ.జగదీష్ నియామకం: రంపచోడవరం ఎస్పీగా ధీరజ్ బదిలీ

పాడేరు,జనవరి30,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.ధీరజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం రంప చోడవరం ఎస్పీగా బదిలీ రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది.పాడేరు ఎస్పీగా రంపచోడవరం ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ.జగదీష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.ధీరజ్ గత ఏడాది మే నెలలో పాడేరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.సుమారు తొమ్మిది నెలలు పాటు పాడేరు ఎస్పీగా ధీరజ్ సేవలందించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఐఎఎస్‌లను, ఐపిఎస్‌ల బదిలీల ప్రక్రియ చేపట్టింది. అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్,పాడేరు ఎస్పీలు బదిలీలు చేసినట్టు తెలుస్తోంది.

## ప్రత్యేకహోదా విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావు

### స్వార్ధం కోసం ముగింపబడిన అధ్యాయాలు -ప్రజా ఉద్యమాల ద్వారా కలిసి సాధించుదాం : జై భారత్ జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వివి.లక్ష్మినారాయణ

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త



ప్రతేక హోదా విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావని స్వార్థం కోసం ముగిపంపడిన అధ్యాయాలు మాత్రమేనని ప్రజా ఉద్యమాల ద్వారా అందరం కలిసి సాధించుకోనేందుకు సరైన సమయం వచ్చిందని జై భారత్ జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వివి లక్ష్మి నారాయణ స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యం లో మంగళవారం ఉదయం జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడాఇ రాజు అధ్యక్షతన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2014 వ సంత్స రంలో అన్ని పార్టీలు ఇచ్చిన ఎన్ఓసిలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రాన్ని విభజించి కొత్తగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని ఈ విభజన సమయంలో కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టం గురించి జరుగుతున్న చర్చల సందర్భంగా రాజ్యసభలో అప్పటి ప్రధాని మనోహన్‌సింగ్ ఐదు సంత్సరాలు ఇవ్వాలని ప్రతిపాధించగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న భారతీయ పార్టీ ఐదు సంత్సరాలు సరిపోదు ప్రత్యేక హోదా 10 సంత్సరాలు కావాలని అని ప్రతిపాధించిదని కానీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక హోదా గురించి ఎక్కడా ప్రస్థావించక పోవడం దారుణమని విమర్శించారు.

## జాతిపితకు ఘన నివాళి : జీవీఎంసీ అదనపు కమిషనర్లు

7వ పేజీ తరువాయి..

వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద మహాత్మా విగ్రహానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా భారత దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్య సాధనకు అవిశ్రాంతి కృషి చేసిన మహనీయులు బాపూజీ అని, సమస్త విశ్వానికి శాంతి సందేశాన్ని ప్రబోధించిన మన జాతిపిత మహాత్మగాంధీ అని, 76వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. క్లీన్లెనెస్ ఈజ్ నెక్స్ టు గాడ్లీనెస్ అనే మహా మంత్రాన్ని సూచించిన ఆ మహాత్ముని వర్ధంతి నాడు జాతీయ పరిశుభ్రతా దినోత్సవంగా మన దేశం ప్రకటించిందని పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు డిసిఆర్ ఫణి రామ్, కార్యదర్శి నలనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ వాసుదేవరెడ్డి అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ ఎన్నికల్లో మూడో ఫ్రంట్‌గా బిఎంఎస్ ...

### తొలి మూడుస్థానాల్లో ఐఎన్‌సిఐయు. ఎన్‌సియు, బిఎంఎస్‌లు

జ్ఞానాపురం, జనవరి 30, ప్రభాతవార్త

నేవల్‌డాక్‌యార్డు వెరిఫికేషన్ ఎన్నికల్లో ఐఎన్‌సిఐయు యూనియన్ అత్యదిక మెజారిటితో ఘన విజయం సాదించింది. సుమారు 5వేల మంది కార్మికులు ఉన్న నేవల్‌డాక్‌యార్డులో మంగళవారం యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే ఐఎన్‌సిఐయు (కాంగ్రెస్ మిత్రపక్షాలు) తొలిస్థానంలో నిలవగా, రెండో స్థానంలో ఎన్‌సియు (వామపక్షాలు, వాటి మిత్రపక్షాలు) , మూడో స్థానంలో బిఎంఎస్ విజయం సాదించింది. నేవల్‌డాక్‌యార్డు చరిత్రలో బిఎంఎస్ తొలిసారిగా యూనియన్ స్థాపనకు అవసరమైన మెజారిటీని సాదించింది. సుమారు 1050 మంది కార్మికులు బిఎంఎస్‌కు మద్దతుగా నిలవడంతో బిఎంఎస్ నాయకులు సాగర్ కార్మికులకు అబినందనలు తెలిపారు. రానున్న కాలంలో బిఎంఎస్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించనున్నట్టు సాగర్ తెలిపారు. ఈ సందర భంగా ఐఎన్‌సిఐయు ప్రదాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎప్పటిలాగే నేవల్‌డాక్‌యార్డు కార్మికులు కాంగ్రెస్ వాటి మిత్రపక్షాలకు అత్యధిక మోజారిటీని అందించారన్నారు. కార్మికులు కోరుకున్న సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటం చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్‌సియు యూనియన్ నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నేవల్‌డాక్‌యార్డు కార్మికులు తమకు 11వందలకు పైగా ఓటింగ్‌తో మద్దతును అందించడం అబినందనీయమన్నారు. వెరిఫికేషన్ ఎన్నికలు సజావుగా నిర్వహించిన నేవల్ యాజమాన్యానికి మూడు పార్టీలకు చెందిన నాయకులు అబినందించారు. ఈ మూడు ట్రేడ్‌యూనియన్లు తమ పరిదిలో ఉన్న సమస్యలపై అవిశ్రాంత పోరాటాలు సాగించనున్నట్టు ప్రకటించాయి.

## ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా దరఖాస్తు చేసిన జీవీఎస్ కమలాకర్‌రావు




విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త

ఆంధ్రాలో సార్వత్రిక ఎన్నికలు జరిగే సమయం దగ్గర పడటంతో ఉత్తరనియోజవర్గం భీమిలీ నియోజకవర్గం కు శాసనసభ్యులు తోపాటు పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. జివివిఎస్ కమలాకర్ గతంలో ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులుగా పోటీచేశారు. భీమిలీ నియోజకవర్గం లో కూడా పనిచేసిన అనుభవం ఉందని మంగళవారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి సీనియర్ నాయకుల సమక్షంలో పోటీ చేసేందుకు దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ హైకామాండ్ ఆదేశిస్తే ఉత్తర నియోజకవర్గం లో భీమిలీ నియోజకవర్గం ఎమ్మెల్యేలుగా పార్టీ హైకమాండ్ ఆదేశిస్తే విశాఖ పార్లమెంట్ సభ్యులుగా కూడా పోటీ చేస్తానని తెలిపారు. దేశం రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని అప్పుడే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు.

## వైసీపీ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతి

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సేవదాల్ అధ్యక్షుడు దాడి రమేష్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి ఘనంగా నిర వ్హించారు. ముందుగా మహాత్ముని చిత్రపటానికి పూల మాలలువేసి నివాళి అర్పించారు. అనతరం వారు గాంధీ సేవలను గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు తోపాటు జిల్లా పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవిరెడ్డి, రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు సుజాత సత్యనారాయణ , పేర్ల విజయచంద్ర , కార్పొరేటర్లు రెయ్యి వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గుపల్లి అప్పలరాజు. జోనల్ ఇన్‌చార్జీలు అల్లంపల్లి రాజబాబు, మారుతి ప్రసాద్, ధర్మరావు, బి.పద్మవతి, జిల్లా అధ్యక్షులు బోని శిరామకృష్ణ, పెంద్ర అప్పన , రాష్ట్ర జిల్లా వివిధ డైరెక్టర్లు శ్రీదేవివర్మ, యువ శ్రీ పాత్రుడు, సువాడ శ్రీదేవి, రాజేశ్వరి ,మోహన్, రాముప్పడు, రాష్ట్ర ,జిల్లా పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు రఘురాజు, మధు సంపతి, రమేష్, సూరిబాబు, పార్టీ నాయుకులు అప్పలనాయుడు, పివి.నారాయణ్, అయింతశెట్టి గోపి. మంచాల మల్లేశ్వరి రాజకుమారి. కిషోర్ , ఆశా తదితరులుపాల్గోన్నారు.

## రైల్వేలో ఘనంగా గాంధీ వర్ధంతి..

జ్ఞానాపురం, జనవరి 30, ప్రభాతవార్త

విశాఖ రైల్వే డివిజన్‌లో మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధుల మాతృదేయాస్ దినాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రైల్వే ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఆర్ఎం సురబ్ ప్రసాద్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు శ్రద్ధాంజలి గడించారు. ప్రతి ఏటా జనవరి 30వ తేదీన భారత్ షహీద్ దివస్ (మాతృదే దినం) నిర్వహిస్తున్నామని డీఆర్ఎం ప్రసాద్ తెలిపారు. మహాత్మగాంధీ మరణించిన దినాన్ని సమరయోధుల దినంగా భారత్ పాటిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రిటిష్ నుంచి భారతను సాధించేందుకు ఎంతోమంది యోధులు అసువులు బాసినట్టు వారికి ఏటా నివాళులు అందజేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయునిపైన ఉందని ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్రక్టికల్ లోకోషెడ్‌ను ఆయన సందర్శించారు. ఆయన కార్మికులు, ఉద్యోగులతో మాట్లాడారు. కార్మికులు సమస్యలను డీఆర్ఎం విన్నారు. ఈ నేపధ్యంలో లోకోషెడ్‌లో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. కార్మికులు పనితో పాటు భద్రతా ఏర్పాట్లు కూడా బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## కూనవరంలో కొనసాగుతున్న జలజీవన్ మిషన్ పనులు

### మెయిన్ పైప్‌లైన్ పనులు చేపట్టడంతో 2రోజులుగా నిలిచిపోయిన నీటి సరఫరా

కూనవరం, జనవరి 30, ప్రభాతవార్త



ప్రతీ ఇంటికి కొళాయి ద్వారా మంచినీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు అల్లూరి జిల్లా మండల కేంద్రమైన కూనవరంలో గత నాలుగు రోజులుగా కొనసాగు తున్నాయి. 10లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ పనులకు సంబంధించి మెయిన్ పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయి. మెయిన్ పైప్‌లైన్ పనులు చేపట్టడంతో గత రెండు రోజులుగా గ్రామంలో కొళాయిల ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. నేటి నుండి మంచినీరును యదావిధిగా సరఫరా చేయడం జరుగుతుందని పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఇదిలా ఉండగా ఇందుకు సంబంధించి జెజెఎం నిధులు సరిపడనంత రాకపోవడంతో కేవలం 400 మీటర్ల మెయిన్ పైప్‌లైన్ పనులు కొనసాగించనున్నట్లు తెలుస్తుంది. కేవలం పదుల సంఖ్యలోనే కొన్ని ఇండ్లకు మాత్రమే ఈ పథకం ప్రయోజనం పొందనున్నట్లు కూడా తెలుస్తుంది.పంచాయతీ పరిధిలో ఎక్కువ శాతం ఇండ్ల యజమానులు పబ్లిక్ కొళాయిల ద్వారానే నీరు తెచ్చుకుంటున్నారు. జలజీవన్ మిషన్‌కు సంబంధించిన నిధులు పూర్తిస్థాయిలో రాగలిగితే ప్రతీ ఇంటికి కొళాయిల ద్వారా మంచినీరు సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనా ప్రతీ ఇంటికి కొళాయిల ద్వారా మంచినీరు సరఫరా చేయగలిగితేనే ప్రభుత్వం చేపట్టిన లక్ష్యం నెరవేరే అవకాశం ఉంటుంది. కేవలం నిధుల కొరతతో కొన్ని ఇండ్లకు మాత్రమే కొళాయిల ద్వారా నీరు అందించే కార్యక్రమం చేపడితే లక్ష్యం నెరవేరదని చెప్పవచ్చు.

## గీతం ఎడుయూత్ మీట్‌లో యువ ప్రభంజనం

### -చైతన్యం నింపిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురుదేవ్ రవిశంకర్ ప్రసంగం

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త




సమాజంలో మానవత విలువలను పెంచడానికి కలిసి నడుద్దాం కలిసి ఎదుగుదాం ముందుకు సాగుదాం అనే నినాదంతో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేఖంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట ఆఫ్ లివింగ్ మంగళవారం నిర్వహించిన ఎడుయూత్ మీట్‌కు యువత పోటెత్తింది. నగరంలోని వివిధ కళాశాలల నుంచి సమీప జిల్లాలనుంచి 50వేల మందికి పైగా యువత ముందస్తుగా పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు కార్యక్రమం అధ్యంతం శ్రద్ధగా ప్రసంగాలను వినడం ఆకర్షించింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు అధ్యాత్మిక వేత్త గురుదేవ్ రవిశంకర్ హాజరై యువతను ఉద్దేశించి చేసిన ప్రసంగం యువతలో చైతన్యం నింపింది. ప్రపంచంలో నేటి యువత తీవ్ర మానసిక వత్తిడలకు లోనవుతోందని వాటి నుంచి బయట పడటానికి కొందరు మత్తు పదార్థాలకు బానిసలగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యోగా ధ్యానం మార్గాల ద్వారా అంతర్గత శక్తులను మేలుకొల్పడంతో పాటు వత్తిడులను దూరం చేసుకోవచ్చునని ఆయన సూచించారు. భారతదేశం ఎన్నో రంగాలలో పురోభివృద్ధి సాధిస్తోందని యువత చైతన్యవంతంగా మారితే ప్రపంచంలో అగ్ర స్థానంలో నిలవవచ్చునన్నారు. ప్రతి యువత తమలోని శాస్త్రవేత్తను బయటకు తీయాలని దేశం గర్వించతగ్గ శక్తులుగా మారాలజి పిలుపునిచ్చారు. ప్రజలు మద్య ఆత్మీయ భావం పెరగాలనిఅందరూ మనవాళ్ళే అన్న భావనతో సమాజంలో మంచిని పెంచాలన్నారు. ఈసందర్భంగా డ్రగ్స్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్ధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో రెండు వేల మంది గీతం విద్యార్ధులు సభ్యులుగా చేరి ప్రయోజనం పొందారని చదువులో సహితం రాణిస్తున్నారని పేర్కొన్నారు. విశాఖలో ని యువతకు అదే ప్రయోజనాన్ని అందించే ఉద్దేశ్యంతో యువత తమ జీవితంలో అత్యుత్తమ ఫలిదాలు సాధించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం నారాయణ విద్యా సంస్థల చైర్మన్ సింధూర, గీతం జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి గీతాంజలి, గీతం రిజిస్ట్రార ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని 9 (1)తో చదువుకోవలసిన రూల్ 8 (5), 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు, డి.నెం.1-30-15(3), వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. వేరొక చిరునామా: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు, రాహుల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్, తత్తడపల్లి, బెరహంపురం, గంజాం జిల్లా, ఒరిస్సా-760001. హామీదారులు: 1) శ్రీ చావా శ్రీనివాస రావు, తండ్రి: కృష్ణ మూర్తి, డోర్ నెం.39-10-46, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530007, 2) శ్రీ కంభంపాటి వెంకట శివ ప్రసాదరావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 3) శ్రీ మొహమ్మద్ కదీర్ అలీ పాషా, తండ్రి : మొహమ్మద్ మస్తాన్ షరీఫ్, ప్లాటు నెం.66, ఎమ్ఐజీ-I, సెక్టార్-II, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, 4) శ్రీ కంభంపాటి శివ నారాయణ రావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 5) శ్రీమతి రొకళ్ళ రేఖారెడ్డి, (తండ్రి: రొకళ్ళ గంగరాజు రెడ్డి) భర్త: కంభంపాటి శివ ప్రసాద్ రావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 6) శ్రీ పెద్దపల్లి అప్పారావు, తండ్రి: లేటు సింహాచలం, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, 7) శ్రీ పెద్దపల్లి అప్పారావు, తండ్రి: లేటు సింహాచలం (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016. 8) శ్రీ పెద్దపల్లి సిరి శ్రీ, (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, 9) కుమారి పెద్దపల్లి రసజ్ఞ, (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.15-06-2020న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.14-06-2020 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.14,05,16,524.77 పై. (అక్షరాల పద్నాలుగు కోట్ల ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.09.10.2020న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-10-2020న (ఆంధ్రప్రభ - విశాఖపట్నం & ప్రకాశం జిల్లా), ధరిత్రి - బరంపూర్ ఎడిషన్ (ఒడియా) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - విజయవాడ, విశాఖపట్నం & ఒరిస్సా ఎడిషన్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.15-06-2020న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు

తనఖాలో ఉన్న మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు గారికి చెందినది: గంజాం జిల్లా, ఒరిస్సా, కొనిసి తహసిల్, తత్తడపల్లి గ్రామం, కొనిసి తహసిల్, ఎస్ఐయస్‌టి దగ్గర, సర్వే నెం.65, 65/478, 65/479, 67, 68, 69, 75, 77, 80, 81, 92/3, 71/65, 96, 98, 99లలోని మొత్తం ఎ.10.183 సెంట్లు లేదా 443571.48 చ॥అ॥ల భూమి మరియు ఎక్విప్‌మెంట్స్‌తో గల భవనం మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది.

బ్లాక్-ఏ: క్రింద అంతస్తు, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు. బ్లాక్-బి: క్రింద అంతస్తు, మొదటి అంతస్తు. వర్క్ షాప్: క్రింద అంతస్తు.

ఒరిస్సా, గంజం జిల్లా, కనిసి యస్ఆర్ఓ, తత్తడపల్లి రెవిన్యూ, కనిసి తహిసిల్, కనిసి గ్రామం, మౌజ, ఓవర్ ప్లాట్ నెం.65,80/497, 84, 85, 91, 96, 95, 92/371, 90, 89, 65/479, 78, 92, 66, 68, 69, 67, 96/448, 98, 99, 65/478, 80, 81, 75, 82, 83, 80/498, కట్టా నెం.35, 83, 29, 110, 123, 65, 121, 100, 12, 5, 22, 79 & 82 (పాత), కొత్త-131/273. ఎ.10.183 సెంట్లు. (డాక్యుమెంట్ నెంలు.5198/07, తేది.29-12-2007, 5199/07, తేది.29-12-2007, 5200/07, తేది.29-12-2007, 5201/07 తేది.29-12-2007, 5202/07, తేది.29-12-2007, 1029/08, తేది.01-03-2008, 1221/08, తేది.12-03-2008, 2263/08, తేది.28-04-2008, 2264/08, తేది.28-04-2008, 2265/08, తేది.28-04-2008, 3745/08, తేది.15-08-2008, 4145/08, తేది.14-07-2008, 4146/08, తేది.14-07-2008, 2259/08, తేది.26-04-2008, 4752/08, తేది.21-08-2008 ప్రకారం). (ప్లాట్ నెం.82 & 83) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.496 & 64లోని భూమి, పడమర: ప్లాట్ నెం.497లోని భూమి, ఉత్తరం: గోలోంతర మౌజా గారి ప్లాట్ నెం.2368లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.81 & 86లోని భూమి. (ప్లాట్ నెం.81) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ కె.రమ్య గారి భూమి, పడమర: శ్రీ వి.బాలకృష్ణ గారి భూమి, ఉత్తరం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి, దక్షిణం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి. (ప్లాట్ నెం.67 & 68) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.66లోని భూమికి సంబంధించినది, పడమర: శ్రీ సిహెచ్.దండాసి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.78 & 79లోని భూమి, దక్షిణం: శ్రీ జి.తామేయ గారి ప్లాట్ నెం.63లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.80లోని భూమి, పడమర: శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.78లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ భూషణ రెడ్డి గారి భూమి,పడమర: శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.499 & 497లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.80లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ భూషణ రెడ్డి గారి భూమి, పడమర: ప్లాట్ నెం.80లోని భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: శ్రీ కె.అప్పారావు మరియు ఇతరులకు చెందిన భూమి. (ప్లాట్ నెం.80/498) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, పడమర: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, ఉత్తరం: గొలంతర మౌజ సరిహద్దు, దక్షిణం: ప్లాట్ నెం.80లోని భూమి. (ప్లాట్ నెం.66) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.76లోని భూమి, పడమర: ప్లాట్ నెం.67లోని భూమి. ఉత్తరం: ప్లాట్ నెం.79లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.63 & 477లోని భూమి. (ప్లాట్ నెం.78) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.79లోని భూమి, పడమర: ప్లాట్ నెం.76లోని భూమి. ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.53 & 67లోని భూమి. (ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: రెవిన్యూ ప్లాట్ నెం.77, పడమర: రెవిన్యూ ప్లాట్ నెం.75, ఉత్తరం: ప్లాట్ నెం.77లోని భూమి, దక్షిణం: నడక దారి. (ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.76, పడమర: ప్లాటు నెం.75, ఉత్తరం: నడక దారి, దక్షిణం: ప్లాట్ నెం.69. (ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: రెవిన్యూ ప్లాట్ నెం.76, పడమర: నడకదారి, ఉత్తరం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ప్లాట్ నెం.75, దక్షిణం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ప్లాట్ నెం.75.

తేది: 30-01-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### వాజపేయి జీవిత ఆధారంగా తీసిన

## మై అటల్ హు చిత్రాన్ని వీక్షించిన జీవీఎల్



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవిత ఆధారంగా తీసిన మై అటల్ హు చిత్రాన్ని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ మిగతా 8లో

## నగరానికి చేరుకున్న క్రికెటర్లు



9లో



## జగన్‌ముఖ్యమంత్రా.. పగటి వేషగాడా....

### అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి జగన్ : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు




జగదాంబ, జనవరి 30, ప్రభాతవార్త

సిద్ధం సభలో జగన్ క్యాట్‌వాక్ చేయడానికి శిలువను ఉపయోగించుకుటారా...జగన్ ముఖ్యమంత్రా పగటి వేషగాడా అని అయ్యన్నటిడిపి నేత మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఏమి పొడిచావో చెప్పగలవా..రాష్ట్రానికి భస్మాసుర హస్తం మిగతా 8లో

## అక్కడి నుంచి...ఆమె...అందుకేనట...!!



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

బొత్స ఝాన్సీలక్ష్మిని విజయనగరం జిల్లలోని ఏ శాసనసభా నియోజకవర్గం నుంచో లేదా విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచో ఎన్నికల బరిలో దింపకుండా విశాఖ ఎంపీ స్ధానానికి వైసీపీ హై కమాండ్ ఎందుకు డెప్యూట్ చేసిందనే దానిపై సర త్రా చర్చ జరుగుతోంది. దశల వారిగా వైసీపీ తొలుత విడుదల చేసిన ఏ జాబితాలోనూ ఆమె పేరు ఎక్కడా లేదు. కానీ అంతకు ముందు నుంచే ఆమెను విశాఖ ఎంపీ అభ్యర్ధిగా ఖరారు చేస్తారనే సంకేతాలు వచ్చాయి. జోరుగా ప్రచారం కూడా జరిగింది. దీనికి ఝాన్సి గానీ ఆమె భర్త మంత్రి బొత్స సత్యనారాయణ గానీ ఖండించలేదు పైగా సిద్ధమంటూ ఝాన్సి స్పష్టమైన సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఇదంతా మిగతా 8లో



## రెండవరోజు కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ

### మహాత్మునికి ఏపీఈఆంఆర్సీ చైర్మన్ నివాళి -రెండవ రోజు అభిప్రాయాలు తెలిపిన వారు 20మంది





లో

### ఫిబ్రవరి మొదటి వారంలో

## సీట్ల సర్ధుబాటు ప్రకటన?

### ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్న పవన్, చంద్రబాబు



8లో

### నగర కమిటీలో ఆది నుంచి

## కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత కల్పించాలి

### జనసేన నగర పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ వెల్లడి



8లో

## ఎంవివి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం.....

### 30వ రోజున సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు -12కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర : ఎంపీ ఎంవివి సత్యనారాయణ





8లో

### మహిళా సాధికారికత జరిగింది అన్నది ఎంత నిజమో...

## రాబోయే ఎన్నికల్లో జగనన్న సీఎం అవుతారన్నది అంతే నిజం

### భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి వెల్లడి



విశాఖపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి ఎమె ్మల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగ సూపర్ ఎంపిపి మజ్జి వెంకట్రావు బిర్బి నాయుడు ఆధ్వర్యంలో ఆనందపురం తర్లువాడలో ఆసరా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. భీమిలి సూపర్ యంపిపి మజ్జి వెంకట్రావు బిర్బా నాయుడు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలకడం జరిగింది. ఏపీ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ జలజీవన్ మిషన్ అంచనా విలువ 46.23 లోల రూపాయలు నిదులుతో తర్లువాడ పంచాయితీ లో ఇంటింటి కొళాయిలు నిర్మాణం కై అవంతి చేతులు మీదుగా శంకుస్ధాపన చేయడం జరిగింది. జగనన్న వివక్ష చూపని పాలన ప్రజల్లోకి వెళ్లడం జరిగింది అనడానికి నిదర్శనం గడపగడపకు వెళ్ళే టప్పుడు ప్రతిపక్ష నాయకులు చేయని మంచిని మాకు చేయకపోగా జగన్ బాబు చేస్తుంటే ఓర్వలేక జగన్ డబ్బులు పంచుతున్నాడు అంటున్నారు. మరి వారి ప్రభుత్వం ఉన్నప్పుడు ఎందుకు మాకు ఇవ్వలేదు జగనన్న మిగతా 8లో

## జాతిపితకు ఘన నివాళి : జీవీఎంసీ అదనపు కమిషనర్లు



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

అహింస సత్యాగ్రహమే ఆయుధంగా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన భారత జాతిపిత మహాత్మాగాంధీ అని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు ఎస్ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు లు పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ సమీపంలోనున్న మిగతా 9లో

## జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



4లో

## రైల్వేలో ఘనంగా గాంధీ వర్ధంతి..




6లో

## పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



4లో

## వాజపేయి జీవిత ఆధారంగా తీసిన ...

7వ పేజీ తరువాయి..

నరసింహారావు వీక్షించారు. విశాఖబీచ్‌లో ఉన్న వరుణ్ ఐనాక్స్‌లో మంగళవారం మధ్యాహ్నం ఎంపీ జీవీఎల్ నరసింహారావు వారి సతీమణి ఈ చిత్రాన్ని వీక్షించారు. ఎంపీ జివిఎల్ మాట్లాడుతూ దేశంలో స్వర్ణ చతుర్భుజి నుంచి పొఖ్రాన్ అణు పరీక్షల వరకు వాజపేయి దేశానికి ఎనలేని సేవ అందించారని వాటిని చిత్రంలో చక్కగా చూపించారని కితాబిచ్చారు. వినోదంతో పాటు...ఒక గొప్ప ప్రజా రాజకీయ యోధుడు జీవితాన్ని ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలిగిందని జీవీఎల్ అభిప్రాయ పడ్డారు. బిజెపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు రవీంద్ర మీడియా ప్రతినిధులు జివియల్‌తో పాటు ఈ చిత్రాన్ని వీక్షించారు.

## అక్కడి నుంచి...ఆమె...అందుకేనట...!!

7వ పేజీ తరువాయి..

ఈజీగా జరిగింది కాదనీ, చాలా స్ట్రేటజిక్‌గానే జరిగిందని అవగతమవుతోంది తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించిన ఝాన్సీ విశాఖలో చదువుకుని విద్యావంతురాలయ్యారు... అనంతరం బొత్స ను వివాహమాడి విజయనగరం కోడలయ్యారు అయినా అప్పటి నుంచి ఇప్పటివరకు విశాఖలోని అన్ని వార్గలవారితో నూ ఆమె సత్సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు. 2001 లో విజయనగరం జిల్లాలోని మెరకముడిదాం జెడ్పీటీసీగా రాజకీయ అరంగేట్రం చేసిన అమె అప్పటి రాజకీయ సమీకరణాలను సోపానంగా చేసుకుని ఏకంగా జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం 2006లో అప్పటి బొబ్బిలి ఎంపీ కొండపల్లి పైడితల్లినాయుడు మరణానంతరం జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఆ తర్వాత మళ్ళీ ఆమె రెండోసారి విజయనగం ఎంపీగా గెలిచారు బొబ్బిలి పార్లమెంటు నియోజకవర్గం తొలి ఎంపీగా గెలిచిన ఘనత కూడా ఝాన్సీదే... అంతేకాదు...15వ లోక్‌సభ కాలం పూర్తయ్యేనాటికి జాతీయ స్థాయిలో ఎంపీల హాజరు సగటున 76శాతంగా ఉంటే ఏపీ ఎంపీల హాజరు 68శాతంగా ఉంది ఝాన్సీ మాత్రం 88శాతం హాజరుతో రికార్డు సృష్టించారు. అంతేకాదు ...146డిబేట్లలో పాల్గొని ఉత్తమ పర్లామెంటేరియన్‌గా కూడా ఎంపికయ్యారు...ఝాన్సీ ఈ పొలిటికల్ ట్రాక్ ను ఆవలోకించిన వైసీపీ హైకమాండ్ వ్యూహాత్మకంగానే ఆమెను విశాఖ ఎంపీ బరిలో దింపింది. కేవలం పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్‌ను మాత్రమే కాకుండా అనేకానేక అంశాలను పరిగణలోని తీసుకుని మరీ ఆమె అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. సామాజిక న్యాయం పేరిట సాధికార యాత్ర చేసిన వైసీపీ అదే క్రమంలో బీసీ అయిన ఝాన్సీ ని ఎంపిక చేసి రాజకీయ ప్రత్యర్థులను ఇరుకున పడేసింది. ఎలాగై అంటే, గత కొన్ని దశాబ్ధాలుగా విశాఖెంపీ స్థానం నుంచి తెన్నేటి విశ్వనాధం భాట్టం శ్రీరామమూర్తి కొమ్మ్యూరి అప్పలస్వామి నేదురుమిల్లి జనార్ధన రెడ్డి, వైఎస్ విజయమ్మ, ఎంవీవీఎస్ మూర్తి కంభంపాటి హరిబాబు, దగ్గుబాటి పురందేశ్వరి ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పోటీ చేశారు. వీరిలో కొంతమంది మైగ్రేటెడ్ కాగా మరి కొంతమంది అగ్ర వర్ణాలకు చెందినవారు సరిగ్గా ఈ కోణం నుంచే వైసీపీ వ్యూహాత్మకంగా పావులు కదిపింది... తమ పార్టీ మొదటి నుంచి చెబుతున్నట్టు ఝాన్సీని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా అగ్ర వర్ణాలకు కాకుండా బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకోవచ్చు...అ ంతేకాకుండా మైగ్రేటెడ్ పీపుల్‌కి కాకుండా విశాఖలోనే చదువుకుని పక్కా లోకల్ క్యాండెట్‌కి ఇచ్చామని కూడా చెప్పుకోవచ్చు...వీటన్నింటీకి మించి ఝాన్సీకి గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ప్రస్తుతం మం త్రిగా బొత్స ఉన్న ఆమె భర్త బొత్స సత్యనారాయణ అండా దండా హంగూ అర్భాటం ఎలాగూ ఉండనే ఉన్నాయి. దీనికి తోడు గతంలో అప్పటి నుంచి ఇప్పటి వరకూ తనకున్న పరిచయాలు కొనసాగిస్తూనే విశాఖ కేంద్రంగా రాజకీయాలు నెరపుతున్నారు. పైగా ఉత్తరాంధ్రలో కాపు సామాజిక వర్గానికి పెద్దన్నగా ఉంటున్న బొత్స పోల్ మేనేజ్మెంట్‌లో కూడా దిట్ట.. వెరసి, ఇవన్నీ కలగలిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 45 శాతానికి పైగా ఉన్న బీసీ ఓట్లన్నీ గంపగుత్తగా ఝాన్సీ కే పడతాయని తద్వారా విశాఖ ఎంపీ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలనేది వైసీపీ ప్లాన్‌లో భాగమని అక్కడికి ఆమె అందుకేని ఇక్కడి వారంటున్నారు...మరి విశాఖ వారేమంటారో వేచి చూడాలి...!!

## రెండవరోజు కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఆర్ధిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయం సేకరణ రెండవ రోజైన మంగళవారం కొనసాగింది ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విశాఖ ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఆవరనలో మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ కాంస్య విగ్రహానికి ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి వి నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రామసింగ్, పివిఆర్ రెడ్డి, ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి, ఎపీఎస్పీడీసీ ఎల్ అండ్ ఏపిసీపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు సంస్థ డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం ఎవివి సూర్యప్రతాప్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్) , బహుళ వార్షిక కాలం వ్యవధి 2024నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి ఏపీజెన్కో సమర్పించిన నెట్వర్క్ ఆదాయ అవసరాలు నివేదికలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వర్చువల్ విధానంలో విశాఖ కేంద్రంగా ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి నాలుగు రోజుల పాటు జరుగుతున్న కార్యక్రమంలో రెండవ రోజు 20మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ సర్కిల్ డివిజన్ కార్యాలయాల్లో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేసారు. వినియోగదారుల ఏపీఈఆర్సీ దృష్టికి తీసుకువచ్చిన సూచనలు అభ్యంతరాలను వాటిపై విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండీలు బుధవారం చెప్పే సమాధానాలను పరిగననలోనికి తీసుకొని టారిఫ్ నిర్ణయించడం జరుగుతుంది ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి సభ్యులు ఠాకూర్ రామసింగ్ పివిఆర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి ఏపీఎస్పీడీసీఎల్ ఏపీసీపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు ఏపీఈఆర్సీ విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గురువారం వరకు జరిగే ఈకార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు ఉదయం 10.30నుంచి ఒంటి గంటవరకు మరల 2గంటల నుంచి సాయంత్రం 4.30వరకు హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపీఈఎస్‌టిఈఆర్ఎన్ పొవర్.కమ్/ఏపీఈరాసిపబ్లిక్‌హియిరింగ్ లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్) పొందవచ్చు.

## ఫిబ్రవరి మొదటి వారంలో ...

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఏపీలో టీడీపీ జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో ఫైనల్ అయ్యే అవకాశం కనిపిస్తోంది ఇప్పటికే రెండు పార్టీల మధ్య పలుమార్లు చర్చలు జరిగాయి. చంద్రబాబు పవన్ కూడా రెండు సార్లు సమావేశం అయ్యారు. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేయాలి. ఏ సీట్లలో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా వారు ఓ అవగాహనకు వచ్చినట్లుగా తెలుస్తోంది ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున మొదటి వారంలోనే సీట్ల సర్దుబాటు ప్రకటన చేస్తే.... తర్వాత అసంతృప్తుల్ని బుజ్జగించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్‌గా పోలింగ్‌కు వెళ్ళేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు.

### ఇటీవల పవన్ సీట్ల ప్రకటనతో గందరగోళం...

పవన్ కళ్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరపున పోటీ చేస్తున్నామని ప్రకటించారు అందులో ఒకటి రాజోలు రెండోది రాజానగరం అంతకు ముందు చంద్రబాబునాయుడు ప్రచార సభల్లో మండపేట అరకులను అభ్యర్థుల్ని ప్రకటించారు ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో పవన్‌కళ్యాణ్‌కి సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటిస్తున్నా తర్వాత నాగేంద్ర బాబు చర్చ, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. దీనికి అవి పెరగకుండా చూసుకోవాలని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

### ఇప్పటికే సీట్ల సర్దుబాటుపై ఓ అంచనా

నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చారని అంతర్గతంగా ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీ తో జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంకొంత సమయంలో అధి కారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని... ప్రచారం జరుగుతుండటంతో వెళ్లినా వెళ్లకపోయినా ...ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మరోసారి సీట్ల అంశంపై చర్చించేందుకు భేటీ కానున్నారు.

### ఉమ్మడి ప్రచారానికి సిద్ధం...

రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే నెల 4నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4న అనకాపల్లి నుంచి పవన్‌కళ్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. ఉమ్మడిగా రాష్ట్రస్థాయి సభల్ని నిర్వహించాలని పవన్ కళ్యాణ్ చంద్రబాబు భావిస్తున్నారు వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నగర కమిటీలో ఆది నుంచి ...

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

శివాజీపాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో విశాఖ జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జి లు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో ముఖ్య సమావేశం నిర్వహించారు. జీవిఎంసీ పరిధిలో గల అన్ని వార్డుల్లో కమిటీలు తొందరగా నగర పార్టీ కమిటీలు అనుబంధ సంఘాల అధ్యక్షులను త్వరలో నియమించాలని సూచించారు. పార్టీ లో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని గౌరవ పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసేవారికి ముఖ్య పాత్ర పోషించే విధంగా కమిటీలలో అవకాశం కల్పించాలని కోరారు. రానున్న రోజుల్లో ప్రతి వార్డులో సమావేశాలు నిర్వహించి పార్టీ మరింత బలోపేతానికి కార్యక్రమంలో రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు రమేష్‌బాబు వివిధ నియోజకవర్గం ఇంచార్జిలు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులు లు తాతారావు , సందీప్ , ఉషాకిరణ్, శివారెడ్డి ప్రశాంతి పాల్గొన్నారు.

## జగన్‌ముఖ్యమంత్రా, పగటి వేషగాడా...

7వ పేజీ తరువాయి..

జగన్ అని పేర్కొన్నారు. విశాఖ నుంచిభీమిలి బీచ్ వరకుఏ స్థలాన్నైనా వదిలిపెట్టావా అని ఓ ఇంటర్వ్యూలో సంతోషంగా వెళ్ళిపోతానన్నాడు జగన్..ఎక్కడికి వెళ్ళిపోతావ్...ఎక్కడ దాక్కున్నా లాక్కొని వస్తాము..ఎసీస యువకుఇన్ని పొట్టన పెట్టుకున్న వ్యక్తిని పక్కన పెట్టుకుని అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరిస్తావా..తాండవ రిజర్వాయర్‌కు నీరు రాకుండా చేయాలని చూస్తున్నావు జగన్, 99 శాతం హామీలు నెరవేర్చానన్నావు ఎలా నమ్మమంటావు అని విమర్శించారు. రైల్వేజోన్ తెప్పిస్తానన్నారు... అమరావతే రాజధాని అన్నావు..ప్రత్యేక హోదా సాధిస్తానన్నావు..సిపిఎస్ రద్దుచేస్తానన్నావు, జాబ్ కేలండర్ అన్నావు..2 లక్షల 30 వేల ఉద్యోగాలన్నావు ఏదీ జరగలేదని మండిపడ్డారు.పోలీసులతో తప్పుడుపనులు చేయించావు.. పోలీసులను కూడా మోసం చేశావు.. సంక్షేమ పెన్షన్‌పై ఇచ్చిన మాట నెరవేర్చుకోలేకపోయావని, ఐదేళ్ళలో ఒక్కోపెన్షన్‌దారుడికి 25,600 నష్టం కలిగించేలా చేశావు..ఎపిలో 8,600 కోట్లు బ్రాందీషాపుల నుంచ అప్పులు తెచ్చావు..30 లక్షల మందికిఇల్లు కట్టానన్నావు..ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం నుంచి లక్షా ఏభై వేల రూపాయలు ఇచ్చారన్నావు. నీవు ఇచ్చినట్టు ఎలా చెప్పుకుటావు..4,80,000 మందికి పెన్షన్ తొలగించావు..విశాఖలో 125 చోట్లస్థలాలు అమ్మేసి 25 వేల కోట్లు తెచ్చుకున్నావు. గాదిరాజుప్యాలెస్‌ను స్వాధీనం చేసుకోవాలని చూశావు..పైకి మాత్రం ఏదీ జరగలేదనే రీతిలో వైసిపి నేత కెకె రాజుతో ప్రెస్‌మీట్ పెట్టించావు.ఏది నచ్చితే అది లాగేసుకుంటారా.. రైతుల పాస్‌బుక్‌లపైజగన్ ఫోటోలు ఎందుకు;పోలాల్లో ఉన్న సర్వేరాళ్ళపై జగన్‌ఫోటోఎందుకు..స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలుఇవ్వకపోవడం ఎక్కడైనా చూశామా? అని ప్రశ్నించారు. ఒరిజినల్ పత్రాల లేకుండా బ్యాంకులు అప్పులిస్తయా..., నాకుప్రాణహాని ఉందనిరివాల్వర్ లైసెన్సకు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకు న్నాను. ఎస్పీ గన్‌మేన్‌ని ఇస్తామన్నారు. వద్దనినేనే చెప్పాను..ఎందుకంటే నేను ఎక్కడ ఉన్నానో వారే ఉప్పందిస్తారనే భయం నాకుఉందన్నారు. తల్లి, చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు.. అయ్యన్నపాత్రుడు నీకుఒక లెక్కా, షర్మిలాపై కూడా అంతమొందించినా ఆశ్చర్యపడక్కర్లేదు.. ఆమెకు సెక్యూరిటీ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈడి అటాచ్ మెంట్‌లో ఉన్నఆస్తులు చేజారిపతాయనే భయ జగన్‌కి ఉందన్నారు. అవి చేజారిపోతే షర్మిలకు రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన వాటాను పంచకుండా ఆపుతున్నాడు.ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తీసుకువచ్చి కోర్టులతో పనిలేదనే రీతిలో జగన్ వ్యవహరిస్తునానడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి మాడుగుల ఇన్‌చార్జి పివిజి కుమార్,పీలా శ్రీనివాస్, పుచ్చావిజయ్‌కుమార్, మల్లా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంవివి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం.....

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

స్థానిక జీవీఎంసీ 20వ వార్డు కొయ్యవీధి రజకవీధి, మధురవీథి, అమ్మవారి వీధి, 19వ వార్డు వాసవానిపాలెం జాలరి ఎండాడ ప్రాంతాలలో పాదయాత్ర కార్పొరేటర్ ముచ్చల లక్ష్మీసురేష్ 19వ వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్, తో కలిసి ప్రతిగడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ మంగళవారం ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా 30రోజుల పూర్తయిన సందర్భంగా 30రోజులు పూర్తయిన సందర్భంగా 19వ వార్డులో బారి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఎంవివి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు పనుల స్ఫూర్తితో ప్రభుత్వం కార్యాలయాల అభివృద్ధి ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. తూర్పు నియోజకవర్గం సంబంధించి ఇప్పటికే పెండింగ లో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. ప్రతిపక్షాలన్నీ కలిసొచ్చినా 2024లో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్ళీ ఎగరేస్తామంటూ స్పష్టం చేశారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూసిన ఆయన...ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వారి కష్టాలను తీర్చడమే లక్ష్యంగా పాలన సాగించారు. దేశమంతా రాష్ట్రం వైపు చూసేలా సంక్షేమాన్ని పరవళ్లు తొక్కించారు. కరోనా కాలంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించిన ఏకైక సీఎం జగన్ సమిష్టగా ముందుకు సాగుతూ మళ్లీ ఆయన్ని ముఖ్యమంత్రిగా చేసుకుంటాం అన్నారు. నెలరోజుల నుంచి తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నామని అదేవిధంగా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారం వెనున వెంటనే చేస్తున్నామని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార చైర్మన్ పేర్ల విజయచంద్ర 20వ వార్డు వైసీపీ అధ్యక్షుడు రవికిరణ్‌రెడి , సూరాడ దాస్ వాడాయోదుల గణేష్, బోణి శివరామ కృష్ణ, కన్వీనర్ పాపారావు గవర కార్పొరేషన్ డైరెక్టర్ జోష్నా బొండా శ్రీను, చొక్కర శేఖర్‌రావు, నరేష్, తిలక్, దిల్‌రాజ్, నరసింగరావు శంకర్, సాయి , శేషు, అశోక్, ప్రదీప్, గ్రామపెద్దలు, చంద్రన బాబులు పద్మజ, బెహ్రావసంత, కన్వీనర్లు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికత జరిగింది అన్నది ఎంత నిజమో...

7వ పేజీ తరువాయి..

పంచుతున్నాడు గాని లంచాలతో ప్రజల సొమ్ము తింటున్నాడు అని ఎవరూ అనడం లేదు కదా అని ఆయన పాలనను మెచ్చుకోలుగా అన్నారు ఇది చాల ప్రజల దీవెనలతో సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అనేది ఎంత నిజమో రాబోయే ఎన్నికల్లో జగనన్న ముఖ్యమంత్రి కావడం అంతే నిజమని అన్నారు. మహిళలు సాధకారికత కోసం మహిళలు అభ్యున్నతికి అభివృద్ధి కోసం మహిళలు సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి ముందడు గు వేయలేదని అన్నారు. మహిళలు పక్షాన నిలిచి వారికి అన్నింటా పెద్దపేట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంటున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ప్రతిపక్షనేత గా జగనన్న అసెంబ్లీలో ప్రజలు పక్షాన గళం విప్పాలని చూస్తే చంద్రబాబు నాయుడు బృందం గళం విప్ప ప్రజాసమస్యలపై అడగనీయకుండా ఆపేసారని ఇక్కడైతే మీరు నన్ను అనగలరు ప్రజాక్షేత్రంలో ప్రజలు వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటానని పాదయాత్రలో ప్రతీ ఒక్కరి సమస్యలు విని నేను విన్నాను నేను ఉన్నాను అన్నమాట కు కట్టుబడి దేవుడి దయతో ప్రజలుదీవెనలతో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక చంద్రబాబు లాగాభూటకుపు హామీలు ఇవ్వకుండా ఎలాంటి వివక్ష చూపకుండా గ్రామ సచివాలయంలో వాలంటీర్లు ద్వారా గడపగడపకు సంక్షోభం పథకాలు అందేలా చేసారని అన్ని వార్గలు తో పాటు నా యస్సి నా యస్టి నా బిసి నా మైనారిటీ అంటూ ప్రతీ బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమం ద్వారా అలాగే పదవుల్లో సముచిత స్థానం కల్పించడం చేసామని పేద పిల్లలు ఉన్నత విద్య కోసం జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం, అమ్మఒడి, పిల్లలకు నాణ్యమైన ఫౌష్టికాహారం అందివ్వడం చేశామని గతంలో ఒక పథకం అందాలంటే వృద్ధులకు పెన్షన్ లు అందుకోవాలన్నా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి మార్చి ఉదయం గడపగడపకు వెళ్లి మన వాలంటీర్లు పెన్షలు అందించే నూతన పాలనకు శ్రీకారం చుట్టానని మహిళా అక్కచెల్లెళ్లు కు డ్వాక్రా రుణమాఫీ వైయస్సార్ ఆసరా చేయూత అలాగే అనిన కులాల మహిళలకు 45సంవత్సరాలునుంచి 60సంవత్సరాలు లోపు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం చేసామని అర్హత కలిగిన ఓ ఒక్కరు ఉండకూడదని ఈ మధ్యలో కాలంలో పలు కార్యక్రమాలు చేపట్టి జల్లెడ పట్టి సమస్యలు పరిష్కారం చేయడం చేసామని అన్నారు. నన్ను మీ చల్లని దీవెనలుతో గెలిపించారనిమూడో సారి కూడా ఇదే భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కు పిలుపునిచ్చారు. అనంతరం మహిళా అక్కాచెల్లెళ్ళు కు 4వ విడత ఆసరా 10,43,93,489కోట్లు రూపాయల చెక్కు అవంతి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. బిఆర్బినాయుడు సొంత నిధులుతో 3వేల మందికి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ముత్తంశెట్టి చేతుల మీదుగా వడ్డించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసీపీ నాయకులు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు అభిమానునలు కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్‌తో పిపిపి మోడల్ ఏటీఎల్ వార్షికోత్సవం

### -ఒప్పో ఇండియా, నీతి ఆయోగ్



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఒప్పో ఇండియా నీతి ఆయోగ్ భాగస్వామ్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్‌తో కలిసి త్రిసూర్ జిల్లా కురియాచిరాలోని సెయింట్ పాల్స్ సీఈహెచ్ఎస్ఎస్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్ ఏటీఎల్ ద్వారా మైలురాయిని గుర్తు చేసుకునేందుకు గ్రాండ్ స్టూడెంట్ ఇన్నోవేషన్ షోకేస్ నిర్వహించింది. సముదాయాలలోని పాఠశా లల విదా ర్యర్థులు గత ఏడాదిలో అభివృద్ధి చేసిన రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ర్యాపిడ్ ప్రోటైపింగ ప్రాజెక్టలను ప్రదర్శించారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ దీపాలి ఉపాధ్యాయ్, కేరళ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్‌స్ట్రాటజిక్ కౌన్సిల్ ప్రోగ్రామ్ కన్సల్టెంట్ బిజు పరమేశ్వరన్ వంటి సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు అతిధులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు. డాక్టర్ ఎ అంజార్, ఎంపిక చేసిన ఏటీఎల్ మెంటర్లు పాల్గొన్నారు. సెయింట్ మేరీస్ కాన్వెంట్ గర్ల్స్ హయ్యర్ సెంకడరీ స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థినులు హాన్నా రీతు సోజన్, ఆన్లిన్ బిజోయ్, అంజెలీనా వీజే అభివృద్ధి చేసిన స్మార్ట్ గాగుల్స్ 3వ స్థానాన్ని దక్కించుకుంది ఒప్పో ఇండియా పబ్లిక్ అఫైర్స్ ఉపాధ్యక్షుడు వివేక్ వశిష్ట మాట్లాడుతూ ఒప్పో ఇండియాలో సంపూర్ణ అభ్యాస అవకాశాలను అందించడం ద్వారా సామాజిక ఉద్ధరణను ముందుకు కొనసాగించడం మా లక్ష్యంగా ఉంది రేపటి పౌరులను భవిష్యత్తుకు తగిన నైపుణ్యాలతో శక్తివంతం చేయాలనే భారత ప్రభుత్వ మిషన్‌కు సహకరిండంలో గర్విస్తున్నాము అని పేర్కొన్నారు.

## డోర్‌స్టెప్ డెలివరీ సేలు తీసుకువచ్చిన ఐకియా

జగదాంబ, జనవరి 30, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన స్వీడిష్ ఓమ్నిచానెల్ గృహోపకరణాల రిటైలర్ ఐకియా తమ ఈ-కమర్స్ డెలివరీలను మహారాష్ట్రకర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఇని 62 జిల్లాల్లో వేల సంఖ్యలో పిన్‌కోడ్‌లకు ప్రారంభించినట్టు పెల్వెరెర్ సిఇఒ అండ్ ఎస్ఓ ఛీఫ సస్టయినబులిటి ఆఫీసర్ వెల్లడించించారు. ఐకియాస్టోర్‌ల వద్ద షాపింగ్ చేయడానికి ఈజంలోని నగరాలు, పట్టణాల నుండి వసోఉ్తన్నవేలాదిమంది కస్టమర్‌ల ఉత్సాహం, డిమాండ్ సందర్శనలను చూస్తూనేఉన్నందున ఈ సేల విస్తరణ జరిగింది.ఈ కొత్త కస్టమర్‌మీటింగ్‌పాయింట్‌లు 7,500కిపైగాచక్కగా రూపొందించబడిన, సరసమైన, మంచి నాణ్యత, పనితీరు, స్థిరమైన గృహోపకరణ ఉత్పత్తులతోపాటు ఇంటికోసం ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తాయి.ఐకియా గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర కర్ణాటక, ఎపి, తెంగాణ నుండి అశేష సంఖ్యలో కస్టమర్ నమ్మకాన్ని పొందింది.

## 98వార్డులో మహాత్మునికి ఘననివాళులు



సింహాచలం జనవరి 30 ప్రభాతవార్త

స్థానికి గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి స్థానిక విలేఖరులు, 98వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ,వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కోలుసు. ఈశ్వర రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ నాయకులు జాతిపీత మహాత్మగాంధికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం మాట్లాడుతూ నేడు మనదేశ ప్రజలంతా ఎంతో ప్రశాంతంగా శాంతియుతంగా జీవించగలగుతున్నమంటే దానికి కారణం మహాత్మాగాంధీయే కారణం అన్నారు. గాంధీ అందించిన సేవలు ,అయన అనుసరించిన సిద్ధాంతాలు ,అహింసా మార్గం కేవలం మన దేశానికి కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అనుసరించే విధంగా ఉన్నయంటే అతిశయోక్తి కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైఎస్సార్ నాయకులు ,స్థానిక విలేఖరులు ,మురళీకృష్ణ ,మురళీ ,వెంకటమూర్తి , సుధాకర్ తదితరలు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న దేవాదాయశాఖ మంత్రి



సింహచలం జనవరి 30 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవము శ్రీవరాహలక్ష్మినృసింహస్వామివారికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కోట్టు.సత్యనారాయణ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఇవో శ్రీనివాసమూర్తి స్వాగతం పలికారు.వారు నామ గోత్రాలతో అంతరాలయంలో పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదములు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటివల ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓకి దేవదాయశాఖ సంబంధం ఉండదు అని, భక్తులు ప్రతి దేవాలయంలో సౌకర్యాలు కల్పిస్తున్నాం అని, ప్రసాదంలో నాణ్యత పెందుతున్నాము అని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సుఖసంతోషాలు తోఉండాలి అంటే మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి సి.ఎమ్. కావాలి అని స్వామివారిని ప్రార్థించాం అని అన్నారు. ప్రతిరోజు నరసింహం జరిగే విధంగా ఆలోచనలు చేస్తాం అని పంచగ్రామాల భూసమస్య పరిష్కారం జరుగుతుందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ,ముందుగా కోర్టుకి లోబడి రిపేర్ వర్క్స్ అనుమతి ఇచ్చాం, త్వరలోనే పంచగ్రామాలు భూసమస్య ,పరిష్కారం జరుగుతుంది అని అన్నారు.

## రాజవొమ్మంగి మండల విద్యాధికారి బదిలీ



రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొ మ్మంగి మండల విద్యాధికారి కె.తాతబ్బాయి దొరను వై.రామవరం మండలానికి బదిలీ చేస్తూ ఉన్నతస్థాయి అధికారులు మంగళ వారం ఉత్వర్ధులను జారీ చేసారని ఏజెన్సీ డి.ఇ.ఓ .వై.మల్లేశ్వరరావు ప్రభాతవార్తకు తెలిపారు. రాజవొమ్మంగి మండల విద్యాధికారి.1 (డిఓ)గా రంపచోడవరం మండల విద్యాధికారిగా కె.వి.వి.సత్యనారాయణదొర విధులను నిర్వహిస్తారన్నారు. ఇప్పటివరకూ రాజ వొమ్మంగి, వై.రామవరం రెండు మండల విద్యాధికారి.1గా తాతబ్బాయిదొర విధులను నిర్వహించారు. ఇప్పుడు వై.రామవరం మండల విద్యాధికారిగా కొనసాగనున్నారని మల్లేశ్వరరావు వివరించారు.

## ప్రేరణలో ఉపాధి అవకాశాలకు అర్జీలను ఇవ్వండి : సిఐ అల్లు స్వామినాయుడు

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాల్లో ఇంటర్ మీడియంతో బాటు ఉన్నత చదువులు చదివి ఇంటి వద్దే ఉంటున్న గిరిజన నిరుద్యోగ మహిళకులకు ప్రేరణ అనే కార్యక్రమంలో ప్రవేటు సంస్థలు ఉపాధి కల్పనకు సంబందిత పోలీస్‌స్టేషన్, సచివాలయ మహిళా కానిస్టేబుల్‌కు కాని వివరాలను అందించి తమ పేర్లను రిజిష్టరు చేసుకోవాలని రాజవొమ్మంగి సిఐ అల్లుస్వామినాయుడు తెలియజేస్తున్నారు. టాటా ఎలక్రానిక్స్ ప్రవేటు లిమిటెడ్‌లో ఆకర్షనీయమైన జీతం, పిఎప్, ఇన్సూరెన్స్, ఉచిత వసతులుతో ఈ ఉపాధి అవకాశాలకు జరిగే ఇంటర్వ్యూల తేదీలను అర్జీదారులకు తెలుపుతామని సిఐ స్వామినాయుడు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు వెంకయ్య, టి.రఘునాధరావు పాల్గొన్నారు.

## దోనెలపాలెంలో జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెల పాలెం గ్రామంలో మంగళవారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 38 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరిగిందని లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రి డా.కె.ఉషశ్రీ తెలిపారు. గర్భిణీలు తీసుకోవాల్సినఆరోగ్య జాగ్రత్తలను యం.యల్.హెచ్.పిసుష్మ అవగాహన కల్పించారు. ఈకార్యక్ర మంలో డా.కె.ఉషశ్రీ, యం.యల్.హెచ్.పి.సుష్మ, హెచ్‌వి చిన్నయ్యమ్మ, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, అంగన్వాడీ వర్కరు కేళెల ఆదిలక్ష్మి, ఆశవర్కర్లు కుంజం దేవి, కుంజం వెంకటలక్ష్మి, చలుమర్తి రాఘవ, పాల్గొని సేవలను అందించారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు ఇవే

రాజవొమ్మంగి మండలంలో ఫిబ్రవరి 2తేదీన బడదనాంపల్లి, 6న వంచంగి, 20న దూసరపాము, 27న శరభవరం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్యశిబిరాలు జరుగనున్నాయి. వివిధ రోగ సమస్యలతో ఉన్నవారు ఈవైద్యశిబిరాలకు వచ్చి వైద్యసేవలను పొందవచ్చునని వైద్యులు డా.సుష్మ, డా.నాగార్జున, డా.యామిని ప్రియ, డా.నాగార్జునలు తెలియజేస్తున్నారు.

## అసాధారణ వృద్ధిని కొనసాగిస్తోన్న జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ యుఎస్ బిలియన్ల జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌లో భాగమైన జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ కార్యకాలపాలు ప్రారంబించినప్పటి నుంచి వ్యాపారంలో పరిశ్రమ వృద్ధి కంటే 5రేట్లు అధిక వృద్ధిని నమోదు చేసింది ఆర్ధిక సంవతసరం 2022లో రూ వేయి కోట్లు దాటిన తర్వాత పెయింట్స్ ఇప్పుడు 15నెలల్లో రూ రెండువేల కోట్లు రన్‌రేట్‌ను తాకింది, రూ 2కోట్లు కంటే ఎక్కువ టర్నోవర్‌తో అర్ధిక సంవత్సరం 2024ని ముగించడానికి కంపెనీ సరైన దిశలో ఉంది ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 9నెలల్లోపే రూ,15వందల కోట్ల మార్కును అధిగమించి, తక్కువ వ్యవధిలో తన తదుపరి రూ వేయి కోట్ల ఆదాయాన్ని సాధించడగలన్న విశ్వాసంతో కంపెనీ ఉంది ఈ మైలురాళ్ళు జేఎస్‌డబ్ల్యూ పెంయిట్స్ ను ఒక ప్రత్యేక స్థానం లో ఉంచుతాయని మేనేజింగ్ డైరెక్టర్ పార్థ జిందాల్ చెప్పారు. దేశంలో 6అతిపెద్ద పెయింట్‌స ప్లేయర్‌గా ఉన్న ప్రస్తుత స్థానం నుంచి రాబోయే కొన్ని సంవత్సరాలలో అతిపెద్ద 4ప్లేయిర్‌లలో ఒకటిగా మారడదానికి కంపెనీని చక్కగా సిద్ధం చేస్తామన్నారు.

## అందుబాటులోకి శాంసంగ్ గెలాక్సీ ఏఐ

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ప్రీమియం సెగ్మెంట్ రెండంకెల వృద్ధిని సాధిస్తున్న భారతదేశంలో శాంసంగ్ యొక్క ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు చక్కటి ప్రదర్శన కనబరిచాయని ఆసంస్థ ప్రతినిధి టీఎం రోహ్ తెలిపారు. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 23 సిరీస్ అమ్మకాలు గెలాక్సీ ఎస్ 22 సిరీస్ తో పోలిస్తే 1.4రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. ఎస్ 23 యొక్క శక్తివంతమైన పనితీరు ఎపిక్ కెమెరా సామర్థ్యాల కారణంగా ఇది సాధ్యమైందన్నారు. ఈసంవత్సరం మేము గెలాక్సీ ఎస్ 24 సిరీస్ తో ఏఐ ద్వారా వినియోగదారు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చాలని గట్టిగా నమ్ముతున్నామన్నారు. ఒక బిలియన్ కంటే ఎక్కువ గెలాక్సీ కస్టమర్లతో మొబైల్ పరిశ్రమలో శాంసంగ్ అగ్రగామిగా ఉందన్నారు. వినియోగదారుల నుంచి సేకరించిన అభిప్రాయాలు మొబైల్ కోసం ఏఐ ని ఆప్టిమైజ్ చేయడానికి సంవత్సరాల తరబడి ఆవిష్కరణలు, పరిశ్రమల ప్రముఖులతో భాగాస్వామ్యాలతో గెలాక్సీ ఏఐతో స్పష్టమైన ప్రయోజనాలతో అర్థవంతమైన వినియెగదారు అనుభవాన్ని అందించడానికి డివైజ్లో లేదా క్లౌడ్‌లో ఏఐ వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ విధానాన్ని తీసుకుంటుందని చెప్పారు.

## రెండు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులు అపర్ణ నూల్యాండ్స్ అపర్ణ సరోవర్ టవర్స్ రూ. 2425కోట్లు పెట్టుబడి తో ప్రారంబించినట్లు ప్రకటించింది. నగరంలో అత్యంత డిమాండ్ ఉన్నతెల్లాపూర్ , నల్లగండ్ల ప్రాంతాలలో ఉన్న ఈ ప్రాజెక్టలు మొత్తం మీద 2500కంటే ఎక్కువ అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉన్నాయని అపర్ణ కన్‌స్ట్రాక్షన్స్ ఏస్టేట్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. దాదాపు 1475చదరపు అడుగుల నుంచి 3700చదరపు అడుగుల వరకు వ్యక్తిగత యూనిట్ పరిమాణాలను అందిస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ఆవిష్కరణలు దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అగ్రగమిగా ఉండాలనే కంపెన్లీ నిరంతర ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయన్నారు. దాదాపు 14కిపైగా ఎకరాల విస్తీర్ణంలో వున్న అపర్ణ న్యూలాండ్స్ ఔటర్‌రింగ్ రోడ్‌కు అద్భుతమైన కనెక్టివిటీతో వ్యూహాత్మకంగా తెల్లాపూర్ వద్ద ఉందిని ఈ ప్రాజక్ట్ ఎనిమిది ఎత్తేన టవర్లను కలిగి ఉంది. ఒక్కొక్కటి 42అంతస్తులతో మొత్తం 1976యూనిట్లు ఉంటాయని చెప్పారు.

## గాంధీజీ విగ్రహానికి దండవేసే అర్హత వైసీపీ పార్టీకి లేదు

### వైసీపీ సిద్ధాంతం చెడువిను, చెడుచూడు, చెడుమాట్లాడు -రానున్న ఎన్నికల్లో 40శాతం టికెట్లు యువతకు కేటాయించాలి : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ విగ్రహానికి దండ వేసే అర్హత వైసీపీ పార్టీకి లేదని తెలుగుశక్తి అధ్యక్షుడు అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన మట్లాడుతూ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గాంధీమహాత్ముడు సిద్ధంతం చెడు వినకు,చెడు చూడకు, చెడు మాట్లాడకు అని చెబితే ప్రస్తుత వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు ,మంత్రులు గాంధీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా చెడును ప్రధానంగా ఎంచుకున్నారని తెలిపారు. ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్రం సాధించారని కులమత వర్గ వ్యతిరేకంగా నిస్వార్థమైన పాలన సాగాలని గాంధీ ఆకాంక్షించారు. యువతతోనే గాంజీ ఆశయాలు సాధ్యం అని వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 40 శాతం టికెట్లు యువతకు కేటాయించాలని రామ్ విజ్ఞప్తి చేసారు. గాంధీజీ కలలు కన్న స్వతంత్రాన్ని జగన్ తూట్లు పొడుస్తున్నారని రామ్ విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ పాలన రాక్షస పాలనగా సాగుతుందన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారని దుయ్యబట్టారు. గాంధీ కన్న కలలు ఇదేనా అని రామ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాలూరు సిద్ధార్ధ, యూత్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొయ్యా రామకృష్ణ , సన్‌మూర్తి , బోడెపూడి దొరబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నగరానికి చేరుకున్న భారత ఇంగ్లాండ్ క్రికెటర్లు

### హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో విశాఖవిమాశ్రయంకు స్వాగతం పలికిన అభిమానులు

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త

భారత్ - ఇంగ్లాండ్‌తో రెండో టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు భారత , ఇంగ్లాండ్ క్రికెటర్లు మంగళవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయం నుండి వారు రోడ్డు మార్గంగుండా నొవాటెల్ హోటల్‌కు చేరుకున్నారు. వారు అక్కడే బస చేయనున్నారు. విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్‌ఆర్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదిక కానున్న దృష్ట్యా ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. వచ్చేనెల 2 నుంచి 6వ తేదీవరకు నిర్వహించనున్న టెస్టు మ్యాచ్‌లో భాగంగాభారత్- ఇంగ్లాండ్ జట్ల ఆటగాళ్లు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకుంటారని ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు. వారి తోపాటు మ్యాచ్ అధికారులు ఇతర సిబ్బంది కూడా వచ్చారని పేర్కొన్నారు. మ్యాచ్ నిర్వహణలో భాగంగా స్థానిక స్టేడియంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ఏసీఏ ట్రెజర్ ఎ.వి. చలంతో కలిసి ఆయన ఆదివారం ఇప్పటికే పరిశీలించారు. స్టేడియం లోపల బయట చేపడుతున్న పనులను రెండు రోజుల్లో గా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో పోలీసుల సమన్వయంతో అవసరమైన భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వాహనాల పార్కింగ్ వద్ద తగిన సిబ్బందిని నియమించి ప్రేక్షకులకు ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్న దృష్ట్యా వారి ఐడీ కార్డులను పరిశీలించి స్టేడియంలోకి పంపనున్నారు. అదేవిధంగా రోజుకు 2,850 మంది చొప్పున 5రోజులకు 14,250మంది రాష్ట్రంలో ఉన్న క్లబ్ క్రీడా కారులకు ఉచిత ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

## న్యూఢిల్లీలోని ఆర్‌డి క్యాంపులో ఏపీ అండ్ టీ ఎక్స్‌ఎల్‌నుండి ఎన్‌సీసీ క్యాడెట్లు

విశాఖసిటీ, జనవరి 30 ప్రభాతవార్త



ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఏపీ అండ్ తెలంగాణ రిపబ్లిక్ డే కంటింజెంట్ (గ్రూప్ సాంగ్)లో 1వ స్థానంతోపాటు నేషనల్ ఇంటిగ్రేషన్ అవేర్నెస్ ప్రోగ్రామ్ (ఎన్ఐఎపి)లో 3వ స్థానం సాధించడం ద్వారా సాంస్కృతిక పోటీలో ప్రతిభ కనబరిచారు. న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్‌లో ఏపీ అండ్ టీ ఎన్‌సీసీ టీమ్ వివిధ విభాగాల్లో మూడు బంగారు ,నాలుగు సిల్వర్‌తోపాటు కాంస్య పతకాలను గెలుచుకుంది. క్యాడెట్‌షేక్ రెహానా ప్రతిష్టాత్మక షో జంపింగ్ ఛాంపియన్ ఆఫ్ దిడే ట్రోఫీని కూడా గెలుచుకుంది. ఎం.శ్రీకాంత్‌తోపాటు సీడీట్ నాగల్ల ధీరజ్ ఉదయం జెడీ, జేడబ్ల్యు ఆర్మీ, నేవీలో బెస్ట్ క్యాడెట్లుగా ఎంపికయ్యారు. డైరెక్టరేట్‌ను గర్వించేలా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుండి బెస్ట్ క్యాడెట్ మెడల్‌తోపాటు లాఠీని కూడా అందుకున్నారు.

## సీసీటీవీ కెమెరాలు, లాక్‌హౌస్ మానిటరింగ్ సిస్టం వలన నేరాలు నిరోధించవచ్చు

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



సీసీటీవీ కెమెరాలు లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం వలన నేరాలు నిరోధించవచ్చు జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అనకాపల్లిలో జరిగిన హత్య వివరాలు తెలియజేశారు. జనవరి 28న దిన సాయంత్రం ఫిర్యాది అయిన కర్రి నాగరాజు, వెంకటకిషోర్‌కుమార్, వయస్సు 47 సంవత్సరాలు, కులం గవర, రైల్వే ఉద్యోగి, సికింద్రాబాద్ స్వగ్రామం గవరపాలెం అనకాపల్లి, అను అస్సామి తన తల్లి కర్రి లక్ష్మి నారాయణమ్మ వైఫ్ లేటు రామ ఒక్కర్తే వారి ఇంటివద్ద ఉంటున్నట్లు జనవరి 26 2024 న సుమారు రాత్రి 8గంటలకు మా అమ్మ ని చూడ్డానికే ఉద్దేశంతో వాళ్ల బావ కాండ్రేగుల మురళీకృష్ణ వెళ్లి నాగండ్రిక కలిసి వాళ్ళు అమ్మ ఇంటికి వెళ్లి చూడగా వాళ్ళ అమ్మ స్పృహ తప్పి కుర్చీలో ఉండటం చూసి వెంటనే వాళ బావ వెళ్లి కలిసి వాళ్లు చెవర్ల ఆసుపత్రి తీసుకొని వెళ్లి అక్కడ ప్రధమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ ప్రైవేట్ హాస్పటల్ లో జాయిన్ చేసినట్లు తెలిపారు. అనకాపల్లి పట్టన పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 49/2024యుఎస్ 307, 394ఐపిఎస్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం ఈ కేసులో ముద్దాయిని మల్ల గోవింద అను వానిని అనకాపల్లి పట్టణం సంతబయలు జంక్షన్ శ్రీనూకాంబికా టిఫిన్ సెంటర్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 6 1/2 తులాల 4పేటల బంగారు చైన్, ఒక ఏపీ 31 సీసీ 3495నెంబర్ గల స్కూటీ మోటార్ సైకిల్ ను పార్క్ సెంటర్ లో ఉన్న తన స్టార్ సిటీ కేబుల్ ఆఫీస్ వద్ద వసపర్చు కోవడమైంది ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ త్వరితగతిన నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నందుకు అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఇటువంటి నేరాలు కట్టేందుకు నిందితులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీటీవీకెమెరాలు, లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం ప్రజలు ఏర్పాటుచేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈమీడియా సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు బి విజయ్‌భాస్కర్ పి సత్యనారాయణరావు, అనకాపల్లి టౌన్ ఎస్‌హెచ్ ఓ జి శంకర్రావు ఎస్సై పి సింహాచలం పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించుటకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలి : జిల్లా ఎస్పీ

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త




రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించుటకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ పోలీసు అధికారులను సిబ్బందికి అనకాపల్లి పట్టణం పెంటకోట సమావేశం హాలు నందు జిల్లా ఎస్పీ ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై 2వ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికలప్రక్రియ విధి విధానాలు ఎన్నికల నియమ నిబంధనలు ప్రవర్తనా నియమావళి ఎలక్షన్ సంబందిత చట్టాలు నేరాలు అక్రమ ఆయుధాలు గంజాయి మద్యం నగదు ఇతర వస్తువు సీజు చేయుప్రక్రియ, విధి, విధానాలు ఎన్నికల నిమమ నిబంధనలు ప్రవర్తనా నియామావళి ఎలక్షన్ సంబంధిత చట్టాలు నేరాలు అక్రమ ఆయుధాలు గంజాయి మద్యం నగదు ఇతర వస్తువు సీజు చేయు ప్రక్రియ సమస్యాత్మక అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసు లకు ఉన్న సందేహాలను ఎస్పీ నివృత్తి చేశారు. రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికాబద్ధంగాఅన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీసు ఆఫీసర్లు సిబ్బంది సమన్వయంతో ఎన్నికల కమిషన్ నియనిబంధనల మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని ఇతర శాఖల అధికారులు సిబ్బందితో సమన్వయంతో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు. ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రింట్ చేసిన పోలీస్ డైరీ 2024 జిల్లా ఎస్పీ ఆవిష్కరించి అదికారులకు అందజేశారు. ఈశిక్షణ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ ఆఫీసర్ ఆదిరాజ్‌సింగ రాణా, అదనపు ఎస్పీలు, బి విజయభాస్కర్, పి సత్యనారాయణరావు డీఎస్పీలు వి సుబ్బరాజు కె వి సత్యనారాయణ, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి చంద్రశేఖర్, జిల్లా ఇతర సీఐలు ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి జనసేన ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు : మాజీ ఎమ్మెల్యే పల్లా

గాజువాక జనవరి 30,ప్రభాతవార్త



రాష్ట్రం ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగు దేశం పార్టీ, జనసేన ప్రభంజనంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకుపోవటానికి సిద్ధంగా ఉందని గాజువాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు విశాఖ పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో బూత్ ఇన్చార్జిలకు, క్లస్టర్ ఇన్చార్జిలకు, యూనిట్ ఇన్చార్జిలకు, రాష్ట్ర పార్టీ ఆదేశాలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలపైన, చివరికి తన చెల్లిపైన రాజకీయ దిగజారుడు విమర్శలు చేస్తున్నాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన 2024 ఎన్నికల్లో వైసీపీకి అంతిమ ఎన్నికలనీ. అన్నారు. ఇంటిగ్రేటెడ్ శిక్షణ టీమ్ లీడర్ మొహమ్మద్ గౌస్, ఓటర్ వెరిఫికేషన్ వినీత్, దినేష్, ఐటీడీపీ సభ్యులు చందు రమేష్, జేపీ రాజు, మన్యపురి శ్రీనివాస్, మల నిర్మల, సుమిత్ర, గంట శ్రీను, కిషోర్, నాయుడులు ఈ కార్యక్రమంలో మహాశక్తి. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ఓటర్ వెరిఫికేషన్,మన టిడిపి యాప్‌పై కార్యకర్తలు ట్రైనింగ్ ఇచ్చారు. నియోజవర్గ సమన్యకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బోండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు నల్లూరి సూర్యనారాయణ, ఎస్.అనంతలక్ష్మి, క్లస్టరు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, యూనిటీ ఇన్చార్జిలు శిక్షణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

మాధవధార, జనవరి 30, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ త్యాగనిరతిని, అహింసా ధోరణిని, క్రమశిక్షణా ప్రవృత్తిని కొనియాడుతూ ఆయన చిత్రపటానికి ఆర్ద్ర హృదయాలతో పుష్పాంజలి అర్పించడం జరిగింది. తదుపరి మహాత్మా గాంధీ స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ గాంధీజీ నిర్యాణమై దాదాపు 76సం.లైన తర్వాత కూడా ఆయన స్ఫూర్తిని జ్ఞప్తికి తెచ్చుకొని సీతం విద్యార్థులు ఆచరించడానికి సిద్ధం కావడం ఎంతో హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ద్వివేదుల వెంకట రామమూర్తి, గ్రంథాలయాధికారిని డా.లెంక సత్యవతి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరకులోయలో తాగునీటి సమస్యను పరిష్కరించండి : ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ

అరకులోయ, జనవరి 30, ప్రభాతవార్త



అరకులోయలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ, ఆదివాసి గిరిజన మహిళా సంఘం నాయకులు శశికళ, సన్యాసమ్మ, సుమిత్రలు డిమాండ్ చేశారు. మంగళవారం వివి జయ విలేకరులతో మాట్లాడుతూ అరకులోయలో గత ఐదు రోజుల నుంచి వీధి కొళాయిలు రావడంలేదని దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కొళాయిలు మరమ్మత్తుల కారణంగా తాగునీటి సమస్య నెలకొందని, తక్షణమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజలు కొళాయిలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత ఐదు రోజులుగా కొళాయిలు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ప్రతిరోజు కొళాయిలు వచ్చే సమయం కంటే అధిక సమయం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వి.ఆర్.పురం క్రీడాకారులు

వి.ఆర్.పురం, జనవరి 30, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రంపచోడవరంలో జరిగిన చివరి పోరులో రంపచోడవరం జట్టుపై వి.ఆర్.పురం క్రీడాకారులు అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించి విజేతలుగా నిలిచారు. రంపచోడవరం ఆటగాళ్ళు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని, సొంతమైదానంలో పది ఓవర్‌లకు గాను, 78 పరుగులకే చేతులెత్తేశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన వి.ఆర్.పురం ఆటగాళ్లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి, 9 ఓవర్లకే విజయాన్ని అందుకొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలుగా నిలిచిన వి.ఆర్.పురంలో జట్టులోని ఆటగాళ్ళు, ప్రత్యర్థి జట్టుపై సతీష్ 24 పరుగులు, గౌతమ్ 16 పరుగులు, అక్షయ్ 10 పరుగులు, నిఖిల్ 10పరుగులు చేశారు.

## వైఎస్సార్సీపి విజయానికి సమిష్టిగా కృషి చెయ్యాలి......

రంపచోడవరం, జనవరి 30, ప్రభాతవార్త



వైఎస్ఆర్సీపి అరకు పార్లమెంట్ సమన్వయకర్త ప్రస్తుత పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయభాస్కర్ (బాబు)ని ఎల్లవరంలో ఎమ్మెల్సీ అనంతబాబు కార్యాలయంలో కలిశారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి వైఎస్ఆర్సీపి పార్టీని లెక్కించుకోవడమే తమ ధ్యేయమని చెప్పారు. రంపచోడవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.

## బీసీ సంక్షేమ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలుగా కేజియా రాణి నియామకం

పాడేరు, జనవరి30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు ఉత్తరాంధ్ర పర్యటన భాగంగా అల్లూరి జిల్లా పాడేరు సందర్శించారు. ప్రస్తుత రాజకీయంగా ఆంధ్రప్రదేశ్లో బీసీలు వెనకబడి ఉన్నారని ఈరోజు ఒక సీఎంని డిసైడ్ చేసే బలం ఉన్నప్పటికీ ఆంధ్రాలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను అడ్డుపెట్టుకొని బీసీల ద్వారా లబ్ధిపొంది అధికారం వచ్చాక పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అలాగే బీసీ రిజర్వేషన్లు పక్కగా అమలు చేయాలని బీసీలకు రాజకీయంగా పెద్దపీట వేయాలని శంకర్రావు అన్నారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా బేతాళ కేజియా రాణిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాంద్రేయింగుల సురేష్‌ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైసిపి ఎమ్మెల్యేలు ఓడిపోవడానికి సిద్ధం కండి...

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం) జనవరి 30, ప్రభాతవార్త



వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడానికి సిద్ధం కావాలని, మిమ్మల్ని ఓడించడానికి ప్రజలందరూ సిద్ధమయ్యారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నాతవరంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకట రమణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. ఈ నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో నర్సీపట్నం నియోజకవర్గంలో అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. నాతవరం మండలంలో సమస్యలపై జనసేన గళం వినిపించినా అధికారులు పాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రధానంగా నాతవరం తాండవ రహదారిని బాగు చేయలేని చేత కాని ఎమ్మెల్యేగా గణేష్ మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. తాండవ లీకేజీలను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. 470 కోట్లతో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన తాండవ ఏలేరు అనుసంధాన పనులు ఎక్కడా ప్రారంభం కాని పరిస్థితి ఉందన్నారు. మండలంలో వెటర్నరీ డాక్టర్లు లేరన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బైన మురళీ, అసిమి కుమార్, నాయకులు వీరుడు బద్రి. అశోకానాయుడు, దేవాడ గోవింద్, మహేష్, ప్రసాద్, శ్రీనివాస్, చినరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం......

యలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త



యలమంచిలి ప్రభుత్వ హైస్కూల్ స్థాపించి నూరు సంవత్సరాల ఆయన సందర్భంగా పూర్వ విద్యార్థులు పుల్లా వెంకట్రావు (రిటైర్డ్ మాస్టారు), ఆడారి పూరి జగన్నాథం, (రిటైర్డ్ లెక్చరర్) చార్టెడ్ అకౌంటెంట్ బంగారు శెట్టి, ఫిజికల్ డైరెక్టర్ కే.దుర్గారావు ఆధ్వర్యంలో స్కూలులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్వ విద్యార్థులచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి పూర్వ విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చిందని అన్ని దానాల కంటే రక్తదానము అతి ముఖ్యమైనదని ఒక ప్రాణాన్ని నిలబెట్టడానికి ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా విశ్రాంతి అధ్యాపకుడు మరియు పూర్వ విద్యార్థి పూరీ జగన్నాథం తెలిపారు. ఈ కార్యక్రమానికి మైత్రి గెడ్డ సభ్యులు, ఈవినింగ్ వాకర్ సభ్యులు, అయ్యప్ప మూర్తి, చిన్నాజీ, ఎలమంచిలి హాకీ అసోసియేషన్ సభ్యులు సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యవతి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, నిర్మాణాలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమల స్థాపన, అభివృద్ధి విషయంలో సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలన్నారు. పరిశ్రమలన్నీ భద్రతా ప్రమాణాలు తప్పక పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో హమాలీల చార్జీలను పెంచే విషయంలో త్వరగా నిర్ణయాలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పారిశ్రామికంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నందున పీఎం ఈజిపి కార్యక్రమంలో లక్ష్యాలు సాధించినప్పటికీ మరింత ఎక్కువగా లోన్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమంలో చేతివృత్తుల వారిని గుర్తించి రిజిస్టర్ చేయించాలని ఆదేశించారు. పారిశ్రామికప్రాంతాలలో చిన్న పిల్లలు, శిశువుల సంరక్షణకు ప్రత్యేకకేంద్రాలు ఏర్పాటు చేసేలా కంపెనీలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఆర్డిఓ ఏ.చిన్నికృష్ణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీధర్, ఏపీఐఐసీ జెడ్ ఎం.త్రినాథ్, డిపిఓ ఆర్. శిరీష రాణి, పిడిఆర్‌డిఏ శచీదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు పారిశ్రామికవేత్తలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత మల్లంపేటలో లింక్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ, జనవరి 30, ప్రభాతవార్త



పాత మల్లంపేట పంచాయతీ శివారు గ్రామాలైన ఉగ్గంపేట నుండి వరకలగాదభపాలెం మీదుగా నిమ్మగడ్డ వెళ్లే లింక్ రోడ్డు నిర్మాణానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని దీంతో పంచాయతీ శివారు గ్రామాలకు మెరుగైన రోడ్ సౌకర్యం కలుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన కూడా ఇదేనని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మెరుగైన సౌకర్యాలు ఉండాలని ఇందులో ప్రధానమైనది రహదారినని అన్నారు. పంచాయతీలో ఉన్న శివారు గిరిజన గ్రామాలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం ఇందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేసుకుంటూ వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీపీ గజ్జలకు మణికుమారి, ఎస్సీ సెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమణమ్మ, రఘురాం, ఎంపీటీసీ యమున, ప్రాజెక్టు డిఈఆర్ఆర్ వి.సత్యనారాయణ, జెఈ కిరణ్‌తో పాటు, వీఆర్వో రామకృష్ణ వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గూడెం పాతవీధిలో ఘనంగా అడవి రాజులబాబు పండుగ

### ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న భక్తులు - ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

గూడెంకొత్తవీధి, జనవరి 30, ప్రభాతవార్త



ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో అనాతి కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న రాజులబాబు పండుగను ఎంతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులందరూ కూడగట్టుకుని ఇరుగుపొరుగు వారికి ఆహ్వానం అందిస్తూ విందు ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహిస్తారు. గూడెం పాతవీధి గ్రామంలో మంగళవారం అడవి రాజులబాబు పండుగ నిర్వహించగా భారీగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై పండుగకు మరింత వన్నెతెచ్చారు. ప్రత్యేకంగా సాంప్రదాయ థింసా నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. విందు ఏర్పాటు చేయడంతో పండుగకు విచ్చేసిన అందరూ కలిసి ఆనందంగా ఆహారాన్ని భుజించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోరాబు శ్రీను,శ్రీకాంత్, ఈశ్వర్ ప్రసాద్, మధు మోహన్, శ్రీరామ్‌మూర్తి, నాడెల ప్రకాష్, ధారబాబు, యువకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులతో మంగళవారం ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజక వర్గం పరిధిలో 54 సెక్టర్లలో 304 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, రవాణా సదుపాయాలు, అందుబాటులో ఉన్న సమాచార వ్యవస్థలపై సెక్టర్ అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందిని తరలించడానికి బస్సులు, జీపులు కావాలో అధికారులను అడిగి నమోదు చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రహదారులు, సమాచార వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీసారు. సర్పంచులతో, గ్రామస్తులను సెక్టర్ అధికారులు కలిసింది లేనిది అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ కేంద్రాలకు అరకు తహశీల్దార్ కేంద్రానికి ఎంత దూరం, ఎన్ని గంటలు ప్రయాణించాలని సెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని మధ్యలో ఎక్కడా వాహనాలు ఆగకూడదని చెప్పారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ బస్సులలో ఎన్నికల సిబ్బంది ప్రయాణించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బస్సులు వెళ్లని గ్రామాలకు జీపులను కేటాయిస్తామని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగానే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్ల మరమ్మతులు చేపడతామిన చెప్పారు. సెక్టర్ అధికారులు మరొక సారి పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్.ఓ, వి.వి.రమణ, ఎస్.డి.లి. పి.అంబేద్కర్, అరుకు నియోజక వర్గం ఐదు మండలాల సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం నియోజకవర్గానికి 7 రోడ్లు మంజూరు

### 20 కోట్ల నాబార్డ్ నిధులు విడుదల : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గంలో ఏడు రహదారులు నిర్మాణానికి 21 కోట్ల 32 లక్షలు రూపాయలు నాబార్డు నిధులు విడుదల అయినట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. ఈ మేరకు ఈనెల 29న జీవో నెంబర్ 92ను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. మొత్తం రాష్ట్రంలో 825 కిలోమీటర్ల మేర పంచాయతీరాజ్ రహదారులు నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. వాటిలో భాగంగా నియోజవర్గంలో రావికమతం బుచ్చయ్యపేట రోలుగుంట చోడవరం మండలంలో ఏడు రహదారులు నిర్మించినట్టు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రెండు మాసాలలో నియోజకవర్గంలో గల అన్ని రహదారులను బిటి రహదారులుగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఇక ఎక్కడ రహదారుల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రస్తుతం మంజూరైన రోడ్లలో రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో రావికమతం సికేపాడు రోడ్డు నిర్మాణం, కోటి 24 లక్షల రూపాయలతో మేడివాడ కానాడ రోడ్డు నిర్మాణం, కోటి 32 లక్షల రూపాయలతో కన్నూరు పాలెం తోటకూర పాలెం రోడ్డు నిర్మాణం, మరో కోటి యాభై లక్షల రూపాయలతో చోడవరం మండలం తిమ్మనపాలెం పోలేపల్లి రోడ్డు నిర్మాణం, అలాగే రెండు కోట్ల 31 లక్ష రూపాయలతో రోలుగుంట మండలం వడ్డిపా గైరంపేట రోడ్డు నిర్మాణం, ఏడు కోట్ల రూపాయలతో రావికమతం మండలం చిన్నపాచీలి బిఎన్ రోడ్డు నుంచి టి.అర్జపురం రోడ్డు నిర్మాణం, అలాగే కోటి 30 లక్షల రూపాయలతో బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట రాజుపాలెం రోడ్డు నిర్మించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

## 74వ వార్డ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింగరావుపై చర్యలు తీసుకోవాలి

గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త



పారిశుద్ధ్యం, క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్‌పై 74వ వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనుసరిస్తున్న విధానంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికు మంగళవారం పారిశుద్ధ్యం, క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్ వినతిపత్రం అందజేశారు. గాజువాక జోన్ కమిటీ, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ 74వ వార్డు కార్మికుడు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ అధ్యక్షుడు, గొలగాని రాము మాట్లాడుతూ ఎంతపని చేసిన వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింగరావు, పారిశుద్ధ్యం కార్మికులమైన మమ్ములను తక్కువ చేసి చూస్తూ, కించపరిచేటట్టు మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మమ్ములను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. కష్టం, సుఖం, మాట్లాడదామంటే, ఎప్పుడు చిరాకు పడుతుంటాడు. వీళ్ళు, వాళ్లు అని తేడా లేదు, స్త్రీ, పురుషులు, సూపర్‌వైజర్స్, సెక్రెటరీస్, వర్కర్స్, ఎవరైనా జాంతానై అంటుంటాడు. ఇలాంటి ఇన్‌స్పెక్టర్ మాకొద్దు బాబోయ్అని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నాగిరెడ్డిని కలిసిన వారిలో సూపర్‌వైజర్స్, శానిటరీ సెక్రెటరీలు ఉన్నారు.

## లోవరాజుకు అభినందనలు...

నక్కపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం క్లస్టర్ నెంబర్-7లో బూత్ నంబర్ 210 ఇంచార్జ్ అద్దూరి లోవరాజు (నక్కపల్లి)100 శాతం పూర్తి చేసిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జి కొప్పిశెట్టి బుజ్జితోపాటు మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు తోపాటు పార్టీ నాయకులు అభినందించారు.

# శీనయ్యా...నువ్వే కావాలయ్యా...!!.



విజయనగరం, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి

ఈ మాట అంటున్నదీ..ఈ మధ్య వచ్చిన ఓ సినిమాలోని ఈ పాట పాడుతున్నదీ ఎవరో కాదు...ఇంకెవరో కాదు..సాక్షాత్తూ జగన్ అభిమానులే..వైసీపీ కుటుంబ సభ్యులే..ఇది కూడా ఇంకెవరినో ఉద్దేశించి అంటున్నదీ కాదు..ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిన్న శ్రీను గురించి అంటున్నదే..వీళ్ళంతా ఇప్పుడిలా ఎందుకంటున్నారంటే ఎన్నికల వేళ ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది కాబట్టి..విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా ఆయన పేరును వైసీపీ హై కమాండ్ నిశితంగా పరిశీలిస్తోందని ప్రసార మాధ్యమాలతో పాటు పార్టీ వర్గాల్లో కూడా విస్తృతంగా ప్రచారం జరుగుతోంది కాబట్టి..నిజానికి చిన్న శ్రీను ఎంపీగా ఎన్నికల బరిలో దిగడం వైసీపీలోని అధికులకు అస్సలు ఇష్టం లేదు..ఎందుకంటే, ఆయన నిత్యం ఇంటా బయటా జనంతోనే ఉంటారు కాబట్టి..సమయం, సందర్భం ఏదైనా 24/7 ఆయన ప్రజలతో మమేకం అవుతారు కాబట్టి..స్వర్గీయ వైఎస్ఆర్ పాదయాత్ర లాంటి అపురూప ఘట్టాలెన్నింటినో చూడడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొన్న చిన్న శ్రీను ఓవర్ నైట్ జిల్లా పరిషత్ చైర్మన్ అయిపోలేదు..పీసీసీ చీఫ్‌గా, మంత్రిగా బొత్స ఫుల్ ఫామ్‌తో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పుడు ఆయన తరపున చిన్న శ్రీను అన్నీ తానే అయి వ్యవహరించారు..అప్పటి కథా కమామీషంతా నడిపించారు...నీడ నేత...పీడ నేత లాంటి నిందలూ పడ్డారు..సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆటు పోట్లను కూడా చవిచూశారు..డీసీసీ చీఫ్‌గా పనిచేసిన చిన్న శ్రీను కాంగ్రెస్ అధికారం కోల్పోయాక అందరితో పాటు తాను కూడా కొంత కాలం సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు....మళ్ళీ అంతలోనే తేరుకుని వైసీపీ కండువా కప్పుకునేందుకు తనతో పాటు తన వాళ్ళందరికీ పాసేజ్ క్రియేట్ చేశారు...తన రాజకీయ చతురతతో 2019 ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలోని అన్ని స్థానాలను వైసీపీ కైవసం చేసుకునేలా కథ నడిపించారు..సక్సెస్ అయ్యారు కూడా..అనంతరం జరిగిన ప్రాదేశిక ఎన్నికల్లో కూడా కనీసం ఒక్కటంటే ఒక్క జెడ్పీటీసీ స్థానాన్ని కూడా తెలుగుదేశం పార్టీ గెలుచుకోనివ్వకుండా చేశారు..వెరసి, అసలు జిల్లాలో ప్రతిపక్షం అనేదే లేకుండా కనికట్టు చేశారు...అయితే ఇదంతా కేవలం ఆయన ఒక్కరి వల్లే అయిందని కూడా అనడం లేదు గానీ సూత్రధారిగా ఎక్కడికక్కడ ట్రబుల్‌ని షూట్ చేస్తూ కీలక భూమి పోషించారనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు..ఇదే చిన్న శ్రీనుకి



టర్నింగ్ పాయింట్ అయింది..ఆయన రాజకీయ సోపానానికి తొలి మెట్టయింది..జగన్‌కి నమ్మిన బంటునీ చేసింది..జిల్లాకి గుండెకాయ లాంటి జిల్లా పరిషత్‌కి చైర్‌పర్సన్ అయ్యేలా కూడా చేసింది..ఇదే పరిణామ క్రమంలో వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడినీ చేసింది..అయితే, ఇంతయ్యాక కూడా ఆయన "ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలన్నట్టు"గా వ్యవహరించారు...ఇప్పటికీ అలాగే ఉంటున్నారు కూడా..వ్యక్తిగత కారణాల నేపథ్యంలో గత కొంత కాలంగా బొత్స కుటుంబానికీ, తన కుటుంబానికీ కొంత గ్యాప్ వచ్చినా "నొప్పించక-తానొవ్వక" అనే విధంగా ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ప్రతిపక్షాలను విమర్శించాల్సిన సమయంలో కూడా సంయమనం కోల్పోకుండా, కొందరు మంత్రులు, ప్రజా ప్రతినిధుల్లాగా నోరు పారేసుకోకుండా హుందాగా మాట్లాడుతూనే జగన్ ప్రభుత్వాన్ని వెనకేసుకొస్తూ కొమ్ము కాస్తున్నారు...వాపో గానీ బలుపో గానీ లేదా ఈ రెండూ కావచ్చు గానీ వైసీపీలోని చాలా మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇటు పిలుస్తుంటే అటెవరినో పలకరిస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ మొహం చాటేస్తున్నారు..కానీ చిన్న శ్రీను జెడ్పీ చైర్మన్ హోదాలో ఇక్కడి అధికార యంత్రాంగానికీ జగన్‌కీ వారధిగా ఉంటూ ప్రభుత్వ కథనాన్ని నడిపిస్తున్నారు...పార్టీ అధ్యక్షుడి హోదాలో క్యాడర్‌కి అను నిత్యం అందుబాటులో నేనుంటానంటూ భరోసా ఇస్తూ భుజం తడుతున్నారు..కాబట్టే ఇంట్లో ఉన్నా, ఆఫీస్‌లో ఉన్నా జనం ఆయన చుట్టూనే ఉంటున్నారు..చిన్న శ్రీను ఇలాగే ఉండాలని కోరుకుంటున్నారు... ఎప్పటిలాగానే తమకి ఆయన సేవలందించాలని అభిలషిస్తున్నారు..ఈ కారణంగానే తమ మధ్య ఉంటున్న ఆయన్ని ఇంకెక్కడికో పంపించి తమకు దూరం చెయ్యద్దని, గుంపులో గోవిందయ్యాలా అస్సలు చెయ్యద్దని వైసీపీ హై కమాండ్‌ని కోరుతున్నారు...ఆయన మాకు ఎంపీగా వద్దు...జెడ్పీ చైర్మన్‌గానే ముద్దు అంటున్నారు...అయితే, కొసమెరుపు ఏంటంటే మన మాట, జనం మాట ఎలా ఉన్నా, పార్టీలో వ్యక్తిగత అభిప్రాయాలు, ఇష్టా ఇష్టాలకు తావే లేదని, అధినేత జగన్ ఆదేశమే శిరోధార్యమని చిన్న శ్రీను ముక్తాయింపునివ్వడం..కొంతమందికి ఇదంతా అతిశయోక్తిలా అనిపించవచ్చేమో గానీ చిన్న శ్రీను గురించి తెలిసిన వాళ్ళందరికీ ఇది వాస్తవమనేది నిస్సందేహం...నిర్వివాదాంశం...మరి వైసీపీ అధినేత జగన్ ఏ నిర్ణయం తీసుకోనునా న్నరో, ఏం జరుగుతుందో వేచి చూడాలి...!!.

## రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వం : గొంపకృష్ణ

శృంగవరపుకోట, జనవరి 30 ప్రభాతవార్త



రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మంగళవారం ఎస.కోట మండలంలో గోపాలపల్లి, రేవళ్ళపాలెం, సీతారాంపురం తదితర గ్రామాల్లో గ్రామ సందర్శన పేరిట బైకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎస్.కోట పట్టణంలోని గొంపకృష్ణ పార్టీ కార్యాలయం నుంచి బైకు ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుందని అవినీతి ఆరాచకలే తప్పా అభివృద్ధి శూన్యమని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేన పార్టీతోనే సాధ్యమన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానోఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెంటు భారతమ్మ 6వ వర్ధంతి

బాడంగి, జనవరి 30 ప్రభాతవార్త



స్వర్గీయ తెంటు భారతమ్మ 6వ వర్ధింతి సందర్భంగా తెంటు సత్యం నాయుడు కోడూరు గ్రామంలో ఉన్న ఎంపిపిఎస్ బిసీ కాలనీ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు 20 జతలు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తెంటు నారాయణ, ఎంపిపి తెంటు మధుసూధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు

శృంగవరపుకోట, జనవరి 30 ప్రభాతవార్త



మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు ఎస్.కోటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట గాంధీ పార్కు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింసా, సత్యగ్రహాలే ఆయుధాలుగా అఖండ భాతవానికి మహాత్మ గాంధీ స్వేచ్ఛ స్వతంత్రాలు ప్రసాదించారని అధ్యక్షుడు బంగారునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ కీన్వనర్ చీమల అచ్చిబాబు, పార్టీ నాయకులు నానాజీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోటపాడు పర్యాట కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గుమ్మలక్ష్మీపురం, జనవరి 30 ప్రభాతవార్త



గత దశాబ్ద కాలంగా మండలంలోని ఎస్.కోటపాడు వన ఉద్యాన కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దాలని ఈ ప్రాంత ఏజెన్సీ వాసుల కళ ఎట్టకేలకు నెరవేరింది. ఎల్విన్‌పేట పంచాయతీ పరిధిలో గల ఎస్.కోటపాడు పర్యాటక కేంద్రాన్ని మాజీ మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మంగళవారం లాంఛనప్రాయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఐటిడిఏ పివో శ్రీ విష్ణు చరణ్ పూజలు ప్రారంభించి ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో ఒక కోటి ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పర్యాటక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పిఒ టెంకాయను కొట్టి బోటు లాంచింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోటుషికారు చేశారు. ఈ కార్యక్కమంలో ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ రాధిక, వైస్ ఎంపిపిలు నిమ్మకశేఖర్, లక్ష్మణరావు, కురుపాం ఎంపిపి పద్మావతి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నిమ్మక గోపాల్, ఏపి బిసి కార్పొరేషన్ రజక సంఘ డైరెక్టర్ జి.గిరి గుమ్మలక్ష్మీపురం ఎల్విన్ పేట గ్రామ సర్పంచ్‌లు బి.గౌరీ శంకరరావు, ఆర్.ఎస్ చైతన్య స్రవంతితో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ 76వ వర్ధంతి

మెంటాడ, జనవరి 30 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మెంటాడ సచివాలయ ఆవరణలో మంగళవారం మహాత్మాగాంధీ 76 వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి గంద్రేటి అప్పలనాయుడు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సా ్వతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. అలాగే సహాయనిరాకరణోద్యమం, చరపారన్ ఉద్యమం, దండి సత్యగ్రహం, క్విట్‌ఇండియా ఉద్యమం, దక్షిణాఫ్రికాలో భారతీయుల తరపున పోరాటంపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేగడి రాంబాబు, విగ్రహాల దాత ముగడ లింగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు మండల తిరుపతిరావు, సచివాలయం కార్యదర్శి రామనాద్, రెగ్యులర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొర్లె అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రగిరి ప్రభుత్వ ఐటిలో ప్లంబింగ్ హబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గుమ్మలక్ష్మీపురం, జనవరి 30 ప్రభాతవార్త



మండల కేంద్రమైన భద్రగిరి ప్రభుత్వం ఐటిఐ శిక్షణ కేంద్రంలో కొత్తగా ప్రవేశ పెట్టిన ప్లంబింగ్ హబ్ కోర్సును కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల ప్లంబింగ్‌కు అమర్చిన పరికరాలను సందర్శించారు. విద్యార్థులకుఏ ఇచ్చే ఈ శిక్షణై ఐటిఐ ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏపీ ఎస్.ఎస్ డిసి జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్ సహకరంతో ఐదు లక్షల రూపాయలు నిధులు కేటాయించి విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి ప్లంబింగ్‌పై రెండు నెలలు పాటు శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు వివరించారు.

### సర్పంచ్‌లు, ఎంపిటసిలు అసంతృప్తి ..

భద్రగిరి ఐటిలో ప్లంబింగ్ హబ్ ప్రారంభోత్సవానికి భద్రగిరి ఐటిఐ ప్రిన్సిపల్ స్థానిక సర్పంచ్‌లకు ఎంపిటిసిలకు ఎలాంటి ఆహ్వానం ఇవ్వలేదంటూ గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బి.గౌరీశంకరరావు, మండల ఉపాధ్యక్షుడు నిమ్మక శేఖర్ మండి పడ్డారు. తమ ఎమ్మెల్యేకు ఆహ్వానం రావడంతో తామంతా ప్రారంభోత్సవానికి వచ్చామని మాకు ఇంతవరు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమని అన్నార. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవాల్లని ఇది అధికారులకు పొరపాటుగా మారిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎల్‌ఈడి లైట్‌లు పంపిణీ చేసిన ఎంపిపి



గరుగుబిల్లి, జనవరి 30 ప్రభాతవార్త

మండలానికి సంబందించి అరుకు పార్లమెంటు సభుయడు నిధులతో మంజూరు చేసిన ఎల్‌ఈడి లైట్‌లను మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలానికి సంబందించి అరుకు పార్లమెంటు సభ్యులు నిధులతో ఎల్‌ఈడీ లైట్‌లను మంజూరు చేశారని పేర్కొన్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి, ఎంపిడిఒ కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోను చంద్రశేఖరరావు, పప్పల సత్యనారాయణ, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది రవి రాంప్రసాద్, గంద్రడ్లి కృష్ణప్రసాద, అలజంగి శ్రీకాంత్, రామశెట్టి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత

గరుగుబిల్లి, జనవరి 30 ప్రభాతవార్త



మండల పరిధిలోలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యపరిష్కరించేందుకు బోరువులు మంజూరు చేయడం జరుగుతుందని మంల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మంచినీటి బోరుబావుల నిర్మాణానికి సంబందించి మంగళవారం ఎంపిపి రామారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రామారావు మాట్లాడుతూ మండలప రిధిలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు గొట్టివలస గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీన ఆయకులు బోను చంద్రశేఖరరావు, పప్పల సత్యనారాయణ తదితరులు రేగాలమ్మ గుడివద్ద, చర్చి వద్ద బోరు బావులు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎంపిపి ఇటీవల కోరారు. ఈ నేథ్యంలో రెండు బోరుబావులను మంజూరు చేయడం జరిగిందని ఎంపిపి రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ గోపి, గౌరీశంకరరావు తదితరులు ఉన్నారు.

## మోడీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన



సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త

సాలూరు పట్టణ జి.జే కాలేజీలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై మన సంకల్పం వికసతి భారతీ కార్యక్రమం బిజెపి పార్టీ నిర్వహించింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, కమిషనర్ టి.జయరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా సంక్షేమ పథఖాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల 12 వేల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్ పేద మహిళలకు అందించారని అలాగే సుమారు 9 లక్షల 20 వేల ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సొంత ఇంటి కల సాకారం చేశారని అనేక విషయాలపై అవగాహన కల్పించారు. అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఒ బి.సత్యవతి, మెప్మా సీఎంఎం పుష్పా, కౌన్సిలర్ హరి, అప్పలకొండ, శ్రీనివాస గ్యాస్ ఏజెనీ వెంకటరావు, బిజెపి నాయకులు గొర్లె మధు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త

నెలవారీ తనిఖీల్లో భాగంగా నెల్లిమర్ల లోని జిల్లా స్థాయి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెచీన్స్ భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. భవనంలోని షట్టర్లకు వేసిన సీళ్లను పరిశీలించారు. సిసిటివి మోనిటర్లను పరిశీ లించి లోపల ఉన్న ఇవిఎం యంత్రాల పరిస్థితిని తెలుసుకున్నారు. సిసిటివిలకు సంబంధించి ఎకు 2వ రోజుల ఫీడ్ అవసరం ఉంటుందని, అందువల్ల అదనపు స్టోరేజ్ కోసం హార్డ్ డిస్కులు సిద్దం చేసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్‌కు సూచించారు. ఈ పర్యటనలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్‌డిఓ ఎం.వి .సూర్యకళ, నెల్లిమర్ల తహసీల్దార్ ధర్మరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సూర్య తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## పేద మహిళలు ఆత్మగౌవరం నిలబెట్టడానికే సంక్షేమ పథకాలు

### మంత్రి బొత్ససత్యనారాయణ




గుర్ల, జనవరి 30 ప్రభాతవార్త

మహిళలు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి వారు గర్వంగా తలెత్తుకునేలా చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పథకాల ద్వారా లబ్ది చేకూరిన ప్రతి ఒక్కఊ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. గుర్ల మండలంల ఆసరా సంబరాలను ఆయన మంళవారం ప్రారంభించారు. ఎంపిపి ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పారదర్శకతతో కూడిన పరిపాలనను అందిస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ, ఎటువంటి సిఫార్సులు లంచాలకు తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చెప్పింది చేస్తామని చేసిందే చెప్పకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి మేలు చేశామని, మీకు మేలు జరిగిందని బావిస్తే తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఆసరా, చయూత తదతర పథకాల ద్వారా మహిళల ఆత్మగౌరవం రెట్టింపు అయ్యిందని చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగు నింపాలని వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని, సగౌవరంగా తలతెత్తుకోవాలని గొప్ప లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన పాదయాత్రలో ప్రజల ఇష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహిళను రుణబారం నుంచి విముక్తి చేసేందుకు అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించడం జరిగిందని, నాలుగో విడగ గుర్ల మండలంలో సుమారు 13,707 మందికి రూ.8.70 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరుగుతోందన్నారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, పార్టీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరి సన్యాసినాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సన్యాసమ్మ, డిసిసిబి చైర్మన్ వెంకట చినరామునాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ బి.బంగారునాయుడు, తోట తిరుపతిరావు, జమ్ము స్వామినాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఆర్డీఒ బి.శాంతకుమారి, ఎంపిడిఒ కల్యాణి, తహశీల్దార్ పద్మావత,ఇ ఎపిఎం నారాయణరావు, పార్టీ నాయకులు బొత్స సందీప్, రెడ్డి మురళీధర్, వలిరెడ్డి శ్రీనివాసరావు, టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు రఅఇపంచిన అనంతరం ముఖ్యమంత్రి సందేశ్యాన్ని వినిపించారు. సాంస్కతిక కార్యరకమాలను ప్రదర్శించారు. మహిళా సంఘాలకు ఆసరా చెక్కులను అందజేశారు.

## కొండంపేట గ్రామస్తులను కలిసిన లోకం



భోగాపురం, జనవరి 30 ప్రభాతవార్త

పూసపాటిరేగ మంలంలో లోకం మాధవి ఆధ్వర్యంలో కొండపేట గ్రామంంలో ఉపాధి హామీ పథంలో భాగంగా పని చేస్తున్న కూలీలను లోకం మాధవి కలిశారు. అక్కడ చెరువు పనులు చేస్తు వారితో మన పార్టీ జనసేన పార్టీ సిద్దాంతాలను అలాగే మేనిఫెస్టో వివరించారు. అనంతరం పవన్ కల్యాణ్‌గారికి ఒక్క చాన్స్ ఇవ్వాలని ఆమె కోరారు.

## మీక్షేమమే మీ కుటుంబానికి రక్షణ కల్పిస్తుంది

సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త




సాలూరు పట్టణ వ్యవసాయ జూనియర్ కళాశాలలో రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం రహదారి భద్రత రక్షణ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ మీ మీద మీ కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వాహనాలతో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించి గమ్యం చేరుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని అలాగే కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ఓవర్‌టెక చేసినప్పుడు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఎస్.ఐ వి.పారావు, జి.మల్లేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యం

### ఎంఎల్‌ఏ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త



సిఎం జగన్మోహనరెడ్డితోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం, నగరపంచాయితీ పరిధిలోని 1489 సంఘాలకు చెందిన 16,137మంది పొదుపు సంఘాల మహిళలకు సుమారు 10.32 కోట్ల రూపాయిల ఆసరా నిధులను పంపిణీ చేసే నిమిత్తం స్థానిక పుట్‌బాల్ మైదానంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన సభలో బడ్డుకొండ మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను శత శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. మహిళా సంక్షేమం కోసం తమ వైసిపి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. ఆసరా,చేయూత పథకాలతో పాటు అమ్మఒడి, పేదలందరికీ ఇళ్లు తదితర పథకాలను మహిళలపేరుమీదనే అమలుచేయడం జరిగిందని అన్నారు. రుణ మాఫీ,సున్నా వడ్డీ తదితర కార్యక్రమాలు మహిళల ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడ్డాయని బడ్డుకొండ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుతో పాటు నియోజక వర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, ఎపిఎస్‌ఆర్‌టిసి రీజనల్ చైర్‌పర ్సన్ గదల బంగారమ్మ,పూసపాటిరేగ ఎఎంసి చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, వైసిపి మండల కమిటి అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,అంబళ్ల శ్రీరాములునాయుడు,వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు జనా ప్రసాద్, మద్దిల వాసు, రేగాన శ్రీనివాసరావు, నౌపడ శ్రీనివాసరావు, టిఎల్‌ఎఫ్ అద్యక్షురాలు కనకల హైమావతి, మండల వెలుగు సమాఖ్య అధ్యక్షురాలు పతివాడ రమణమ్మ, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్,కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, మెప్మా పిడి బి.సుధాకర రావు, వెలుగు ఎసి బంగారమ్మ, ఎపిఎం లోపింటి సత్యనారాయణ, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, ఎంపీడీఓ జి.రామారావు, నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్‌ఐ రాజ్యలక్ష్మి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు

## రామతీర్థం ఆలయానికి స్టవ్‌ల వితరణ

నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం పరిధిలోని బోడి కొండపై ఉన్న కోదండరాముని ఆలయంలో ప్రతిరోజు జరిగే కైంకర్యాల నిమిత్తం విశాఖపట్నానికి చెందిన బాలాజీ భక్త బృందం విద్యుత్ స్టవ్, గ్యాస్ స్టవ్ వితరణగా అందజేశారు.వీటిని మంగళవారం దేవస్తానం అర్చకులకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రామతీర్థం సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సుదర్శనం విజయ్‌కుమార్, అర్చకులు ఖండవిల్లి కిరణ్‌కుమార్, పెద్దింటి పవన్, భక్త బృందం ప్రతినిధి కాంచనమాల తదితరులు పాల్గొన్నారు

# ఆసరా సభలో మహిళలు ఆగచాట్లు

## కుర్చీలు లేక ఎండలో నిల్చున్న మహిళలు-భోజనాల వద్ద సిగపట్లు





సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగిన ఆసరా కార్యక్రమంలో పలువురు మహిళలు నానా అగచాట్లు పడ్డారు. సుదూర ప్రాంతం తీర గ్రామాల నుంచి డ్వాక్రా మహిళలు ఆటోలలో మండల కేంద్రం చేరుకున్నప్పటికి అందరికీ కూర్చోవడానికి సరిపడిన కుర్చీలు లేకపోవడం చాలా మంది మహిళలు టెంట్‌బయట ఎండలో నిల్చుని అవస్థలు పడ్డారు. డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 4వ విడత ఆసరా నిధులు ఇటీవల విడుదల చేశారు. ఈ మేరకు అధికారులు మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్, అలాగే శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పేడాడ తిలక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంత వరకు బాగానే ఉన్నా ఉదయం పది గంటలకు సభ జరుగుతుందని ప్రకటించిన అధికారులు గంట ఆలస్యంగా సభ ప్రారంభం అయ్యింది. వైఎస్సార్ ఆసరా నిధులు మీ ఖాతాలో సభకు వచ్చే వాళ్లకే జమ చేస్తారని లేకుంటే జమ చేయరని వెలుగు సిఎఫ్ ద్వారా మహిళా సంఘం సభ్యులకు చెప్పడంతో భావనపాడు నుంచి ఉమిలాడ వరకు డ్వాక్రా మహిళలు వృద్ధులు, వికలాంగులు సైతం వ్యయప్రయాసలు భరించి సభ ప్రాంగణంకు చేరుకున్నారు. అధికారులు అంచనాలకు మించి మహిళలు రావడంతో కుర్చీలు సరిపడలేదు. నేతలు మెప్పు పొందేందుకు అధికారులు డ్వాక్రా మహిళలకు సభకు తెప్పించారు కానీ వారికి కూర్చోవడానికి కావల్సిన కుర్చీలు, నిల్చోవడానికి నీడ కూడా లేకపోయింది. దీంతో పలువురు మహిళలు చెట్లు నీడను ఆశ్రయించగా మరికొంత మంది మహిళలు సభ మధ్యలో నుంచే వెనుదిరిగిపోయారు. వెళ్లిపోతున్న మహిళలకు ఆపేందుకు వెలుగు సిబ్బంది ప్రయత్నించినప్పటికి చాలా మంది మహిళలకు వచ్చిన ఆటోలలో తిరిగి వెళ్లిపోయారు. ఆటోకి 80 రూపాయలు ఇచ్చి వచ్చాను కాని ఇక్కడ కూర్చోవడానికి నిలువ నీడ కూడా లేదని మూలపేటకు చెందిన మల్లమ్మ వాపోయింది. ఇదిలా ఉండగా సభ ప్రాంగణం దగ్గరలోని తోటలో సభకు వచ్చిన డ్వాక్రా మహిళలకు భోజనాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అయితే ముఖ్య అతిథులు తిలక్, దువ్వాడ మాట్లాడుతుండగా సభా ప్రాంగణం వదిలి పలువురు మహిళలు వెళ్లిపోయారు. వారిని స్థానిక వైసీపీ నాయకులు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికి ఆపలేకపోయారు. వేలాది మందికి రెండే కౌంటర్లు పెట్టడంతో తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఒకానొక దశలో పోలీసులు జోక్యం చేసుకున్నప్పటికి మహిళలు భోజనాలు కోసం ఎగబడడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది. దీంతో కొంత మంది మహిళలు భోజనాలు చేయకుండానే ఆటోలలో తిరుగు ప్రయాణమయ్యారు. ఆసరా నిధులు ఖాతాల్లో జమ చేస్తారని సిఎఫ్ చెబితే వచ్చాం కాని ఇన్ని ఇబ్బందులు ఉంటాయంటే వచ్చేవాళ్లం కాదని పలువురు మహిళలు వాపోయారు.

# మంచి మార్కులతో ఉత్తీరణత సాధించాలి

## జిల్లా సంక్షేమశాఖాధికారిణి అనురాధ



సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు సూచనలు, సలహాలు పాటించి మంచి మార్కులో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా వెనుకబడిన తరగుల సంక్షేమ శాఖ అధికారిణి ఈ.అనురాధ అన్నారు. సంబొమ్మాళి బాలుర వసతిగృహాలు విద్యార్లుకు ప్రేరణ, పునఃచ్చరణకు సంబంధించి అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పరీక్షలకు ఇంకా తక్కువ సమయం ఉన్నందున ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో నందిగాం, పోలవం, కోటబొమ్మాళి, కురుడు, సంతబొమ్మాళి, నౌపడ, బోరుభద్ర, నౌపడ, పాత టెక్కలి వసతి గృహాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సంక్షేమ శాఖ అధికారులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సంక్షేమ శాఖ అధికారి తట్ట త్రినాధరావు, సంక్షేమ శాఖ అధికారులు సంఘం జిల్లా అధ్యక్షులు సత్తారు ఆనందరావు, స్థానిక వార్డెన్ బి.రామారావు, శ్రీనివాసరావు, శివప్రసాద్, పలువురు వార్డెన్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముంగెన్నపాడు కొండ... ప్రాణాలపై బండ

## అర్ధరాత్రి సమయంలో కొండ పేలుళ్లు-భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



ఆమదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త

సరుబుజ్జిలి, బూర్జ మండలాల సరిహద్దుల్లో ఉన్న ముంగెన్న కొండలో అర్ధరాత్రి వేళ పేలుళ్లు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. రాత్రి వేళల్లో కొండలను పేలుడు పదార్థాలను వినియోగించు బ్లాస్టింగ్ చేయడం వలన ఎప్పుడు ఏ రాయి తమ ఇంటిపై పడుతుందోనని పరిసర గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి బ్లాస్టింగ్ చేసి పగలంతా మిషనరీలను ఉపయోగించి క్వారీ పనులు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

### జనావాసాల నడుమ పేలుడు పదార్థాలు నిల్వలు

కొండ పేలుడు పదార్థాలను ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి రొట్టవలస, మునగవలస ప్రాంతాల్లో జనావాసాలు నడుమ నిల్వ చేస్తున్నట్లు సమాచారం. ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు గ్రామాల్లో ఉంచడం పట్ల పలువురు ఆందోళనకు గురవుతున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ

క్వారీ నిర్వహణకు అనుమతులు కొంత విస్తీర్ణం మేరకు తీసుకుని అనుమతులు లేని ప్రాంతంలో కూడా ఇష్టారాజ్యంగా కొండ పేలుళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు తెలిపారు. క్వారీలో పని చేస్తున్న కార్మికులకు ఎటువంటి భద్రా చర్యలు కల్పించకుండా పనులు చేయిస్తున్నట్లు సమాచారం. కొండను ముందుగా డ్రిల్లర్లుతో కన్నాలు పెట్టి తదుపరి కొండపై ప్రాంతాలకు కార్మికులు తాళ్ల సహాయంతో వెళ్లి మందుగుండును అందులో ఏర్పాటుచ ఏసి నిప్పు పెట్టి వెంటనే తాడు సహాయంతో కిందకు వస్తున్నారు. దీని తరచూ వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.

### గత రెండేళ్ల కాలంలో క్వారీలో పలు ఘటనలు

మునగవలస గ్రామానికి కార్మికునికి పేలుడు పదార్థం ధాటికి కాలు కోల్పోయాడు. మరో కార్మికుడుపై కొండరాయి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటీవల రొట్టవలసలో నివాసముంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి కొండను బ్లాస్టింగ్ చేస్తున్న సమయంలో రాయి తలకు తగిలి మరణించాడు.

# ఘనంగా గాంధీ వర్ధంతి



ఆముదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణం వన్‌వే కూడలి వద్ద గల గాంధీ విగ్రహానికి మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని కృషి చేసి సత్యం, అహింస, శాంతి మార్గాలలో స్వాతంత్ర్యాన్ని సాధించిన గొప్ప మహనీయులు మహాత్మాగాంధీని నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్ర భారతదేశం అనాటి మహనీయుల త్యాగ ఫలమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి లకినేని నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వ షన్ముఖరావు, ఆముదాలవలస నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లకినేని సాయిరాం ఎస్సీ సెల్ కార్యదర్శి బొత్స రమణ, కూన సుందరరావు, గురుగుబెల్లి కృష్ణమూర్తి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష తప్పనిసరి చేసుకోవాలి

పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

వ్యవసాయ భూమిలో సాగుకు అనుకూలమైన శక్తి ఉందో లేదో అని తెలియజేసే ప్రక్రియ భూసారపరీక్ష అంటారని ఈ పరీక్ష రైతులు చేయించుకుంటే అధిక లాభాలు ఉంటాయని సెంచూరియన్ విద్యార్థులు తెలిపారు. పాతపట్నం మండలం సీతారాంపల్లిలో పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట విత్తనాలు వేసే ముందే భూసార పరీక్ష చేయడం వలన ఎంత మోతాదులో ఎరువులు వేయాలో తెలుస్తుందని తద్వారా రైతులకు ఎరువులు ఖర్చు కూడా తగ్గుతుందని మరియు భూసార పరీక్షకు మట్టిని ఎలా సేకరించాలని గ్రామ ప్రజలకు రైతులకు ఒడిశా గజపతి జిల్లా సెంచూరియన్ విశ్వవిద్యాలయంకు చెందిన వ్యవసాయ విద్యార్థులు దత్తాత్రేయ, చైతన్యకుమార్, హరి ధృవ, పవన్‌కుమార్ వీళ్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయకర్త డాక్టర్ అశోక్‌కుమార్, సహాయకులు జి.శేఖర్ సూచనల మేరకు విద్యార్థులు అవగాహన కల్పించారు.

# అన్న క్యాంటీన్‌కు 15వేల రూపాయలు వితరణ

కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు 186వ రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడకు చెందిన చెరుకూరి జగదీష్ అన్న క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రిలో భాగంగా 15వేల రూపాయలు విరాళం టీడీపీ కార్యాలయానికి అందజేశారు. దాతకు తన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మాగాంధీకి నివాళులు



పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

పాతపట్నం మేజర్ పంచాయతీలో జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి సందర్భంగా పాతపట్నం మండల కేంద్రంలోని కోర్టు జంక్షన్‌లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి నివాళులు అర్పించారు.

# వ్యవసాయ పనిముట్లు పంపిణీ



మెళియాపుట్టి, జనవరి 30 ప్రభాతవార్త

మండలం కుద్దబ గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ ఎడిషనల్ పీడీ జయరాం హాజరయ్యారు. ఈ గ్రామంలో పిఎంకెఎస్‌వై ఐడబ్ల్యుఎంపీ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం 90% రాయితీతో టార్పాన్లు, ఆయిల్ ఇంజన్లు, బ్యాటరీస్, స్ప్రేయర్లు, పవర్ స్ప్రేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేయు సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ పార్టీలకతీతంగా సంక్షేమాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరోజిని, ఏపిఓ రవి, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్ ఉర్లాన బాలరాజు, యోగి, శశిభూషణరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామప్రజలు హాజరయ్యారు.

# స్మశానవాటికకు వెళ్లే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

కంచిలి మండలం కొల్లూరు గ్రామ సచివాలయం పరిధిలో సిర్తలి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే రహదారిలో ఎంపీపీ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పైల రేఖాలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, కాయ నూకయ్య, పైల గణేష్, గేదెల దాలయ్య, పైల మాధవరావు, పైల భీమారావు, కీలుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంటి అద్దాలు పంపిణీ



కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

కంచిలి మండలం కేశరిపడ గ్రామ సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్2 కార్యక్రమం ఎంపీడీఓ వి.నీరజ అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్1లో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి చూపు అద్దాలు మరియు వివిధ ఆరోగ్య పరీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కప్పల యుగంధర్, ఎంపీటీసీ సభ్యులు మెండ ప్రకాశరావు, ఎక్కల పంచాయతీ సర్పంచ్ రంగాల శ్రీనివాసరావు, బెల్లుపడ పంచాయతీ సర్పంచ్ ఆయుదం జయరాం, వైస్ సర్పంచ్ దేశెట్టి దాలిబందు, ఉమాశంకర్, ఇప్పిలి నీలయ్య, స్పెషలిస్ట్ డాక్టర్స్ కంటి పరీక్షల వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 22 నుంచి వుడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై గ్లోబల్ సమ్మిట్

గార, జనవరి 30 ప్రభాతవార్త

బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై ఇండియా వుడ్ 2024 ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియా వుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50పైగా దేశాల నుంచి 75వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్‌వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది.

# నాటుసారా అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త

సరిహద్దు రాష్ట్రమైన ఒడిశా నుంచి అక్రమంగా నాటుసారా తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి అక్రమ నాటుసారాను స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం మండలంలోని మాతల బస్టాండ్ వద్ద పాతపాడుకు చెందిన సతివాడ ప్రసాదరావు అలాగే సరిహద్దు రాష్ట్రం ఒడిశా కాశీనగర్ బ్లాక్ హడ్డుబంగి గ్రామానికి చెందిన సల్ల ప్రసాదరావులు ఇరువురు వేర్వేరుగా కౌసల్యాపురం వద్ద ఒకరు, మాతల బస్టాండ్ వద్ద ఒకరు వేర్వేరుగా 5 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా స్థానిక పోలీస్ సిబ్బంది పట్టుకుని వారి నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనపర్చుకుని సీజ్ చేసినట్లు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తెలిపారు. ఇరువురిపై వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మాతల చెక్‌పోస్టు వద్ద ఎస్సై ఎం.ఎ మహమ్మద్ తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.

# డాక్టర్ బగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నరసన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త

డాక్టర్ బగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలాకి మండలం గుప్పిడిపేట గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మంది బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ, పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నందిపిల్లి దండాసి, గ్రామ సర్పంచ్ నందిపిల్లి పైడితాత, పెద్దరైతప్పయ్య, అప్పలస్వామి, రాజు, మల్లేష్, గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేటలోని వీరన్నాయుడు కాలనీలో గల వీధుల్లో పర్యటించడానికి విచ్చేసిన మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ రమణమూర్తికి ఘనస్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు. ముందుగా సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం వీధుల్లో పర్యటించి టీడీపీ జనసేన ఉమ్మడి పార్టీల మినీ మేనిఫెస్టో అని ప్రజలకు వివరించి రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వ కూటమిని ప్రతి ఒక్కరు కూడా రాష్ట్ర గ్రామాలను అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో సైకిల్‌గుర్తుపై ఓటేసి రాష్ట్ర నియోజకవర్గాల అభివృద్ధిఇలో మీవంతు కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గొద్దు చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ సర్పంచ్ ఊర్ణ పెద్దబాబు, మాజీ వార్డు సభ్యులు బోయిన ఆనంద్‌స్వామి, మాజీ ఎంపీటీసీ జామి వెంకటరావు, మాజీ వార్డు సభ్యులు వారణాశి మురళి, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ బేవర రాము, పార్లమెంట్, వాణిజ్య కమిటీ సెక్రటరీ కోరాడ రామచంద్రరావు, వార్డు సభ్యులు బోయిన సతీష్, సరిపల్లి మధు, తలభక్తుల గోవిందరావు, పీసా కృష్ణ, బోయిన నర్సింహమూర్తి, దుప్పలపూడి లక్ష్మణ్, దంత త్రినాధ్, యువత తంగి తారకేశ్వరరావు, రమేష్, పల్లి సీతాపతి, బలగ ప్రహర్ష, ముద్దాడ రామకృష్ణ, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో పయనిద్దాం



కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో పయనిద్దామని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు టీడీపీ ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# అంగన్వాడీలకు జీవిత బీమా తప్పనిసరి

## రాజాం ప్రాజెక్ట్ పీఓ తోట కనకదుర్గ



రేగిడి, జనవరి 30 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన యోజన బీమా పథకంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని రాజాం ఐసిడిఎస్ ప్రజెక్టు పిఒ తోట కనకదుర్గ సూచించారు. ఈ మేరకు మంగళవారం రాజాం నియోజకవర్గం రేగిడి, సంకిలి, బూరాడ, ఉణుకూరు సెక్టార్లను పరిశీలించి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యకర్తలు, ఆయాలకు బీమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిఎంజెవైపి అలాగే పిఎంఎస్‌బిపి ఈ రెండు బీమాలు కార్యకర్తలు, ఆయాలు రిజిస్ట్రేషన్‌లో భాగస్వాములు అవ్వాలన్నారు. ప్రధానమంత్రి జీవన యోజన బీమా పథకంలో రిజిస్ట్రేషన్ ఉంటే బీమా వర్తిస్తుందన్నారు. కార్యకర్తలు ప్రతిరోజు సమయానికి కేంద్రాన్ని తెరవాలన్నారు. పౌష్టికాహారం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగితే తప్పనిసరిగా సమాచారం అందించారన్నారు. 14 ఏళ్ల లోపు బాల కార్మికులుగా గుర్తించాలన్నారు. నాడు నేడు పనుల్లో భాగంగా రాజాం నియోజకవర్గంలో 339 అంగన్వాడీ కేంద్రాలకు గాను 94 కేంద్రాలకు గాను పక్కా భవనాలు ఉన్నాయని అలాగే 27 అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు దాతలు ఉచితంగా భవనాలు అందించారన్నారు. నాడు నేడులో నూతన అంగన్వాడీ భవనాలకు భనవాల నిర్మాణాలు వివిధ స్థాయిల్లో పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. మరికొన్ని భవనాలకు మరమ్మతుల నిధులు మంజూరయ్యాయని వాటి పనులు జరుగుతున్నాయని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అన్నారు. కార్యకర్తలకు, ఆయాలకు సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఆటపాటలు నేర్పాలన్నారు. పీఓతో పాటు ఏసీ నారాయణరావు, సూపర్‌వైజర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# మరియగిరి యాత్రకు పోటెత్తిన క్రైస్తవ భక్తులు



వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని యు.వెంకంపేట జంక్షన్‌లో మంగళవారం జరిగిన మరియగిరి యాత్రకు పోటెత్తిన భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. క్రైస్తవుల సహాయమాతకు మొక్కులు తీర్చుకునేందుకు అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు గావించారు. తమకున్న భక్తిభావాలను చాటుకున్నారు. ఈయాత్రకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు విచ్చేయడంతో ఆ ప్రాంగణమంతా కిటకిటలాడింది. పాలకొండ డిఎస్పీ జీ.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో సిఐ చంద్రమౌళి నేతృత్వంలో స్థానిక ఎస్సై ఎం.గోవిందతోపాటు ఐదుగురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది బందోబస్తును నిర్వహించి ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. అలాగే ఆర్టీసీ సంస్థ కూడా ప్రత్యేక బస్సులను నడిపి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

# ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలించిన ఆర్డీఓ



వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని రేగులపాడు సచివాలయంలో మంగళవారం ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పాలకొండ ఆర్డీఓ ఎం.లావణ్య పరిశీలించారు. ఇల్లు రిజిస్ట్రేషన్ స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ వ్యక్తిత్వ వికాసానికి క్రమశిక్షణే మూలం : ఆర్ఐఓ



జలుమూరు, జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం సందర్భంగా ఇంటర్ విద్యార్థులు వీడ్కోలు సభ మంగళవారం ఘనంగా జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులు ఆర్ఐఓ ప్రగడ దుర్గారావు మాట్లాడుతూ మానవ వ్యక్తిత్వ వికాసానికి క్రమశిక్షణ మూలమని పేర్కొన్నారు. క్రమశిక్షణ మనిషికి పేరు ప్రతిష్ట, ప్రఖ్యాతి, ఉన్నత స్థితిని తెచ్చి పెడతాయని అన్నారు. ఈ కళాశాలలో చదివిన వారంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మన ప్రాంతానికి మంచి పేరు తేవాలని కోరారు. ఆర్ఐఓ ప్రగడ దుర్గారావుకు విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఎసి) దొంపాక వేణుగోపాలరావు, సిబ్బంది సత్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాదరావు, కాంతారావు, రామకృష్ణ, సురేష్, దుర్గాప్రసాద్, ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, భీమారావు, హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా కుటుంబాలను మానవతా ధృక్పదంతో ఆదుకోవాలి



జలుమూరు, జనవరి 30 ప్రభాతవార్త

శ్రీకాకుళం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును 98 ఎంటిఎస్ ఉపాధ్యాయులు తమ వినతిపత్రంను అందజేశారు. బుధవారం జరగబోవు కేబినేట్ సమావేశంలో మా యొక్క ఆరు సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని మనవి చేస్తున్నట్లు తెలిపారు. 98 డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాఉలు సర్వీసు నుంచి పొడిగింపు, 12 నెలల వేతనం ఇప్పించుట గూర్చి, రెగ్యులరేషన్ 100% గ్రాస్ శాలరీ ఇప్పించుట గూర్చి, ఫిక్స్‌డ్ పెన్షన్ ఇప్పించుట గూర్చి తదితర అంశాలు కేబినేట్‌లో తీసుకు రాగలందులకు కృషి చేస్తారని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాము. అందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ట రాంబాబు, రాజగోపాల్, చిత్రి మల్లేష్, పాపాచారి, శ్యాం తేజేశ్వరరావు పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీ చేరికలు



కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో టెక్కలి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు భారీస్థాయిలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. టెక్కలి మండలం లింగాలవలస పంచాయతీ సన్యాసిపేట గ్రామానికి చెందిన జన్ని లచ్చయ్య, సింగుమాస సింహాచలం, పున్నయ్య, జన్ని మనోజ్, కుమార్, మధు, దిలీప్, ఎ.వెంకటేష్, దుర్గాప్రసాద్, ఎం.మధు మరియు వారి అనుచరులు 25 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. అలాగే అయోధ్యపురం పంచాయతీ చిన్నరోకళ్లపల్లి, దీపావళి గ్రామాల నుంచి బి.మల్లేశ్వరరావు, బి.అప్పారావు, బి.కృష్ణారావు, దుర్యోధనరావు, బాలరాజు, ఎం.దాలినాయుడు, బి.నాగభూషణరావు, డి.నాగరాజు, డి.లక్ష్మినారాయణ, డి.నర్సింహులు, డి.అప్పన్న, డి.లక్ష్మినారాయణ, బి.వీరయ్య, తాతారావు, జోగులు, జోగారావులతో పాటు 40 కుటుంబాలు చేరాయి. సంతబొమ్మాళి మండలం ఆకాశ లక్కవరం గ్రామం నుంచి సుగ్గ రమేష్ మరియు వారి అనుచరులు, కటుంబ సభ్యులు అలాగే లింగూడు పంచాయతీ పాత లింగూడు గ్రామం నుంచి పరపటి రామారావు, పరపటి కృష్ణయ్య, గేదెల కూర్మారావు, మూలపేట పంచాయతీ విష్ణుచక్రపురం నుంచి జీరు బాబూరావు, జీరు శ్యామలరావు, గిన్ని శ్రీనులకు అచ్చెన్నాయుడు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. దీంతో పాటు మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, జీరు భీమారావు, ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, **B. THARINAMMA** spouse of EX JC-224684K NB SUB **BYPOTHU CHINNA BABU** resident of Vill & PO - Busikidi, Via – Gurandi, Dist – Gajapati (Odisha) PIN- 761210 have changed my Name from **B. THARINAMMA** to **BYPOTHU TARINAMMA** and date of birth from **24.04.1969** to **26.05.1968** vide Affidavit dated 29/01/2024 before Notary, Parlakhemundi, Gajapati (Dist.), (Odisha), India.

31-1Pg10:Layout 1 1/1/02 6:25 AM Page 1



# రెండోటెస్టుకోసం ప్రాక్టీస్ షురూ!






**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌ను ఓటమితో ఆరంభించిన టీమిండియా వచ్చేనెల 2వ తేదీ విశాఖ వేదికగా రెండో టెస్టుకు పోటీపడుతోంది. ఎలాగైనా గెలిచి సిరీస్‌లో బోణీకొట్టేకసితో ఉంది. ఇంగ్లండ్ జట్టుకూడా తొలిమ్యాచ్ తరహాలోనే రెండో టెస్టును గెలిచేందుకు సిద్ధపడుతోంది. బుధవారం నుంచి ప్రాక్టీస్ సెషన్స్‌లో రెండు జట్లు పాల్గొంటున్నాయి. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఇంగ్లండ్‌ను ఓడించడం అంత ఈజీ కాదు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మకు తన అమ్మమ్మ ఇలాకాలో మరోసారి కఠినపరీక్షే ఎదురవుతోంది. కాగాభారత జట్టుకు గట్టిదెబ్బలే తగిలాయి. తొలిటెస్టులో గాయపడిన స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, ఇపుడురెండోటెస్టుకు దూరం అయానయరు. వారిస్థానంలోసర్ఫరాజ్‌ఖాన్, సౌరబ్‌కుమార్, వాషింగ్టన్‌సుందర్‌లను బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపికచేసింది. ఇక రాహుల్‌స్థానంలో రజత్‌పాటిదార్ అరంగేట్రంచేస్తున్నాడు. రజత్ లేదా సర్ఫరాజ్‌ఖాన్‌లలో ఎవరో ఒకరు టెస్టుక్రికెట్ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది. వీరిదనదరూ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. మేనేజ్‌మెంట్‌మాత్రం పాటిదార్‌వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక తొలిటెస్టులో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీలేని లోటు స్పష్టంగా కనిపించింది.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకడుతున్నపుడు కోహ్లీ వంటి ఆటగాడు జట్టులో ఉండేపరిస్థితి మరోవిధంగా ఉండేది. వ్యక్తిగత కారణాలతో విరాట్‌రెండు టెస్టులకు దూరంగా ఉన్నాడు.సిరీస్‌మొత్తానికి కూడా కోహ్లీ దూరం అవుతాడన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్లపైనే ఉన్నాయి. తొలిటెస్టులో విఫలం అయిన వీరు వైజాగ్ టెస్టులో అయినా తిరిగి ఫామ్‌లోకి వసానతరని ఆశిస్తున్నారు. ఇక విశాఖ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడినడ ఎసిఎ విడిసిఎ నరకికెట్‌స్టేడియంలో టీమిండియాకు ఘనమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో టీమిండియాకు ఓటమి లేదు. ఇప్పటివరకూ ఇక్కడ జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ భారత్‌ఘన విజయం సాధించింది. 2016లో జరిగిన ఇంగ్లండ్ మానయచ్‌లో భారత్ 246 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అలాగే 2019లతో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లోనూ 203 పరుగులుతేడాతో టీమిండియా భారీ విజయంతో నిలిచింది.



# ఆల్‌రౌండర్‌కు డీఎస్పీఉద్యోగం

## రూ.3 కోట్ల నగదు పురస్కారం

**లక్నో:** భారత మహిళల క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్ దీప్తిశర్మకు అరుదైన గౌరవం దకినకంది. 26 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్‌కు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం డీఎస్పీ హోదాను కల్పించింది. గత కొంతకాలంగా జట్టులో నిలకడగా రాణిస్తున్న దీప్తి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా (అవధ్‌పురి)కి చెందిన అమ్మాయి. తాజాగా లక్నోలో జరిగిన ఓకార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ దీప్తికి డీఎస్పీ నియామక పత్రంతోపాటు రూ.3 కోట్ల నగదు బహుమానం కూడా అందించారు. గత ఏడాది ముగిసిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలవడంతోపాటు 2022లో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం సాధించిన భారత జట్టులో దీప్తి సభ్యురాలిగాఉంది. ఈ సందర్భంగా దీప్తి హర్షం వ్యక్తంచేసింది. ఈమేరకు ట్వీట్‌చేస్తూ యుపిసీఎం నుంచి పురస్కారాలు అందుకుంటున్న ఫోటోలను షేర్‌చేసింది. 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన దీప్తి ఇప్పటివరకూ 194 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు తీసింది.

# వీక్షలకులనుంచి ఎన్నో వెకిలి వేధింపులు!

## చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్

**ముంబయి:** భారత చెస్‌ప్లేయర్ తనకు ఎదురవుతున్న వేధింపులపై పెదవి విప్పారు. ఇటీవలజ రిగిన టోర్నమెంట్‌లో కొందరు వీక్షకులనుంచి తాను చేదు అనుభవం ఎదుర్కొన్నట్లు భారత చెస్‌ప్లేయర్ దివ్యా దేశ్‌ముఖ్ పేరొనకంది. నెదర్లాండ్స్‌లోజరిగిన టాటాస్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఆమె పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దివ్య తాను ఎదురొనకన్న అనుభవాన్ని ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. ఎప్పటినుంచో చెప్పాలని అనుకుంటున్నానని, నా టోర్నీ ముగిసేవరకూ వేచి ఉన్నానని అన్నది.క్రీడాకారి ణులతో వీక్షకులు ఎలా వ్యవహరిస్తారో తాను గమనించానని, వారు ఆటమీదకంటే నాకురులు దుస్తులు,యాస వంటి అనవసర విషయాలేపట్టించుకుంటున్నారని తెలిపింది. క్రీడల్లో సామర్థ్యంతో సంబంధం లేకుండా తమపై ఒక అభిప్రాయానికివస్తుంటారని అలాంటివారి తీరుబాధించిందని ఆమె అన్నారు. అలాగే పురుషులతోపాటు మహిళలకు కూడా క్రీడల్లో సమాన హోదా దక్కాలని ఆశించారు. 18 ఏళ్ల దివ్య గత ఏడాది ఆసియా మహిళల చెస్‌ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. ఇటీవల జరిగిన టాటా స్టీల్‌మాస్టర్స్ 4.5 స్కోర్‌తో 12వ ర్యాంకుతో దివ్య ఆటను ముగించింది.




# ఐసిసి చీఫ్ పదవిపై జైషా నజర్!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌నియంత్రణమండలి కార్యదర్శిగా ఉన్న జైషా త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా ఎన్నికవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కుమారుడు జైషాకు ఐసిసి ఛైర్మన్‌పదవి వరించబోతున్నదని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ఏడాది నవంబరులో ఐసిసి ఛైర్మన్‌గా జైషా బాధ్యతలుచేపట్టనున్నట్లు తెలుస్తోంది. అందుకు గ్రౌండ్‌వర్క్ కూడా చకచకా ముగించినట్లు సమాచారం. ఈ వాదనలకు మరింత బలంచేకూర్చేలా ఆతడు త్వరలోనే రెండు కీలకపదవులకు రాజీనామాచేస్తున్నారు. జైషా ప్రస్తుతం బిసిసిఐ కార్యదర్శితోపాటు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్నారు. త్వరలోనే ఎసిసి వార్షిక సమావేశాలు ఇండోనేసియాలోనిబాలీలో జరగాల్సి ఉంది. ఈసమావేశాల్లోనే జైషా తన నిర్ణయాన్ని ప్రకటించే ఛాన్స్ ఉంది. ఎసిసి అధనయక్షుడి పదవీకాలం రెండేళ్లుకాగాప్రస్తుతం జైషా రెండో సంవత్సరంలో ఉన్నారు. ఇక 2019లో బిసిసిఐ సెక్రటరీగా ఎన్నికైన జైషా భారతక్రికెట్ బోర్డుకు కర్త, కర్మ, నరకియగా వ్యవహరిస్తున్నాడు.

# డేవిస్‌కప్ భారత్‌జట్టుకు పాక్‌లో భారీ భద్రత!

**కరాచి:** పాకిస్థాన్‌లో 60 ఏళ్ల తర్వాతపర్యటిస్తున్న భారత్ డేవిస్ కప్‌జట్టుకు పాక్‌ప్రభుత్వం భారీ భద్రత కల్పిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వాధినేతకు ఇచ్చే ఐదంచెల భద్రతను భారత జట్టుకు అందిస్తోంది. ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సి ఉన్న డేవిస్ టెన్నిస్ వరల్డ్‌కప్‌గ్రూప్‌ప్లే ఆఫ్ టైలోభాగంగా భారత్ పాకిస్థాన్‌కువెళ్లింది. భద్రతా కారణాల రీత్యా భారత ఆటగాళ్లు అధికారులు పాక్ వెళ్లడానికి సందేహించినా తర్వాత పాకిస్థాన్ టెన్నిస్ ఫెడరేషన్ ఇచ్చిన హామీతో భారత జట్టు దాయాది దేశంలో పరనయటిస్తోంది. భారత డేవిస్‌కప్ టీమ్ చివరిసారిగా 1964లో పాకిస్థాన్‌లో ఆడింది. తర్వాత పాక్‌కు భారత్‌జట్టు వెళ్లడం ఇదే తొలిసారి కావడంతో డేవిస్‌కప్ టెన్నిస్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఐదుగురు ఆటగాళ్లు, ఇద్దరు ఫిజియోలు ఐటా అధికారులు ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్నారు. ప్రయాణంలో భారత్‌జట్టుకు ఎస్కార్ట్ వాహనాలు, హోటల్స్‌లో వారికి వివిఐపి ఆతిథ్యం దక్కుతోంది. మ్యాచ్‌లు జరగాల్సి ఉన్న ఇస్లామాబాద్‌స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలుచేస్తున్నారు. ఇస్లామాబాద్‌లోపదివేల సీసీ కెమేరాలతో నగరం నిఘా నీడిలో ఉంది. పిటిఎఫ్ కారనయదర్శి కల్నల్ గుల్ రెహ్మాన్ మాట్లాడుతూ 60 ఏళ్ల తర్వాత భారత డేవిస్‌కప్‌జట్టు పాక్‌లో ఆడుతోందని, భారత జట్టుకు మేం ఐదంచెల భద్రత కల్పిస్తున్నామని ఇస్లామాబాద్ అంత సేఫెస్ట్ సిటీ మరోటి లేదని, ఇప్పటికే ఇక్కడ ఎన్నికల హడావిడి మొదలయిందని, ఎన్నికల క్రమంలో ఇప్పటికే భద్రత పెరిగిందని, టెన్నిస్‌జట్టుకు భద్రతపరంగా రాజీపడేన ప్రసక్తేలేదన్నారు. ఈ టూర్ సక్సెస్ అయితే తర్వాతభారత క్రికెట్ జట్టు కూడా పాకిస్థాన్‌లోపర్యటిస్తే చాలా సంతోషిస్తానని టోర్నీలో పాక్ తరపున ఆడుతున్న అకీల్ ఖాన్, ఐసమ్ ఉల్ హక్‌లు పేర్కొన్నారు.

# మయాంక్ అగర్వాల్‌కు అస్వస్థత

## అగర్తలా ఆసుపత్రిలో చికిత్స



**అగర్తలా:** టీమిండియా క్రికెటర్ కర్ణాటక జట్టు రంజీ సారధి మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు లోనుకావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అగర్తలాలో త్రిపురతో ముగిసిన మ్యాచ్‌లో గెలిచిన అనంతరం కర్ణాటక జట్టు సూరత్‌కు పయనం అయింది. విమానంలో కర్ణాటక జట్టుతో ఉన్న అగర్వాల్ నోటి గొంతుతో మంటతో ఇబ్బందిపడ్డాడఉఎ. దీనితో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అగర్వాల్‌వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. కలుషిత నీటిని తాగడం వల్లే ఆతడు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన కర్ణాటక గోవాతోపాటు త్రిపురపైనా గెలిచింది. అంతకుముందు గుజరాత్‌తో ఓడినా పంజాబ్‌తో మ్యాచ్‌డ్రా అయింది. త్రిపురతో ముగిసిన తర్వాతరైల్వేస్‌తో ఆడేందుకు సూరత్‌కు బయలుదేరింది విమానంలో ఉండగానే పలు సార్లు మయాంక్ వాంతిచేసుకున్నాడు. అదేసమయంలో ఆతడు తనకు నోరు, గొంతులోమంటగా ఉందని టీమ్‌మేనేజ్‌మెంట్‌కు చెప్పడంతో ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. త్రిపుర క్రికెట్ అసోసియేషన్‌ప్రతినిధి మాట్లాడుతూ కర్ణాటక జట్టు సూరత్‌కు వెళ్లిందని, అదేసమయంలో అగర్వాల్ తనకు గొంతులో మంటగా ఉందని చెప్పాడు. వెంటనే విమానం దించి అగర్తలాలోని ఒక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం వైద్యులపర్యవేక్షణలో ఉన్నాడు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు! స్మాల్‌క్యాప్ అప్..మిడ్‌క్యాప్ డౌన్..

**ముంబయి, జనవరి 30:** స్టాక్ మార్కెట్లలో ఒడుదొడుకులు పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 802 పాయింట్లు క్షీణిస్తే, నిఫ్టీ 21,550 పాయింట్ల దిగువనే ముగిసింది. కీలక ఈక్విటీ సూచీలు మంగళవారం చెప్పుకోదగిన నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ మాత్రం 21,550 స్థాయి దిగువన స్థిరపడింది. ఒకదశలో 21,813.05 పాయింట్లకు చేరింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 801.67 పాయింట్లు క్షీణించి 71,139.90 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచి 215.50 పాయింట్లు క్షీణించి 21,522.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.53శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం పెరిగాయి. మార్కెట్లలో మొత్తం ఈ విభాగం కొంత సానుకూలంగా నడిచింది. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి సమీపభవిష్యత్తులో కొలమానాన్ని ప్రకటించింది. 3.65శాతం నుంచి 16.25 శాతానికి చేరుతుందని తేల్చింది. వివిధ విభాగ సూచీలపరంగా చూస్తే నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 0.96 శాతం పెరిగింది. మీడియా సూచి కూడా 0.41 శాతం, రియాల్టీ సూచి 0.38శాతం పెరిగాయి. ఇక నిఫ్టీలో వినియోగరంగ సూచి 1.16శాతం, ఎఫ్ఎంసిజి సూచి 1.02శాతం, ఫార్మాసూచి 0.87శాతం క్షీణించాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.11గా నడిచింది. అంతకుముందుసెషన్‌లో 83.16లుగా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు నాటికి సూచీతే 0.50శాతం పెరిగి 62,500గా ఉంది. అమెరికా డాలర్‌సూచి 0.13శాతం క్షీణించింది. అమెరికాలో పదేళ్ల బాండ్ల సూచీ రాబడులు కూడా 0.86శాతం క్షీణించి 4.057గా నమోదయ్యాయి. ఇక కమోడిటీల పరంగా చూస్తే బ్రెంట్ ముడి చమురు మూడు సెంట్లు తగ్గింది. బ్యారెల్‌కు 82.37 డాలర్లుగా నడిచింది. యూరోపియన్ మార్కెట్లు కొంత సానుకూలంగానే ఉన్నా ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిసాయి. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల పెంపు నిర్ణయాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. అమెరికా స్టాక్స్ కూడా కొంతమేర పెరిగాయి. ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లతోపాటు మెగా కాప్ రాబడుల ఫలితాలు, అమెరికా ఆర్థిక గణాంకాలే ఇందుకు కీలకం అయ్యాయి.



# 11% పెరిగిన రెడ్డీస్ నికర లాభం

**హైదరాబాద్, జనవరి 30:** డా.రెడ్డీస్ ల్యాబ్స్ మూడో త్రైమాసికంలో నికరలాభం 11శాతం పెరిగి 1381 కోట్లకు చేరినట్లు కంపెనీ ప్రకటించింది. మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే లాభాలు చేకూరినట్లు తెలుస్తోంది. ఔషధ తయారీ కంపెనీ నికరలాభం డిసెంబరు చివరి నాటికి త్రైమాసికంలో పెరగడం కేవలం కంపెనీ అనుసరించిన వ్యూహాల వల్లనేనని తెలుస్తోంది. నిపుణుల సర్వేలో కంపెనీకి 1313 కోట్లు మాత్రమే లాభాలు వస్తాయన్న అంచనాలను తల్లకిందులు చేసింది. రాబడులు ఏడుశాతం పెరిగి రూ.7237 కోట్లకు చేరాయి. సర్వేల్లో అయితే రూ.6982కోట్లు మాత్రమే వస్తాయని చెపితే అంతకుమించి నమోదుచేసింది. కంపెనీ పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు రూ.2034 కోట్లుగా ఉంటాయని, నాలుగుశాతం పెరిగినట్లు వెల్లడించింది. అదే కొన్ని సంస్థల అంచనాల ప్రకారం చూస్తే రూ.1984 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఇక మార్జిన్ కూడా 28.1శాతం నుంచి 28.7 శాతానికి పెరిగింది. మార్కెట్ అంచనాల ప్రకారం 28.4శాతంగా మాత్రమే ఉంది. రెడ్డిల్యాబ్స్ కంపెనీ షేర్లు బిఎస్ఇలో 0.03శాతం పెరిగి 5845.75 రూపాయలుగా కొనసాగాయి. బెంచ్ మార్క్ సెన్సెక్స్‌లో 1.11శాతం క్షీణత నమోదయింది.




# 2జి,3జి నిలిపివేయాలని కేంద్రంపై ఒత్తిళ్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** దేశంలో 5జి టెలికం సేవలు ప్రారంభమైనప్పటికీ, 2జి, 3జి సర్వీసులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ 2జి నెట్‌వర్క్‌పై పనిచేసే ఫీచర్ ఫోన్లను వినియోగించే వారి సంఖ్య కోట్లలోనే ఉంటుంది. దేశీయంగా 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో 2జి, 3జి సేవలను పూర్తిగా నిలిపివేయాలని జియో, వొడాఫోన్ ఐడియా తాజాగా ప్రతిపాదించాయి. ప్రభుత్వమే ఇందుకు విధానపరమైన నిర్ణయం తీసుకోవాలంటూ ట్రాయ్‌కు తెలియచేశాయి. దేశంలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చి యేడాది దాటింది. జియో, ఎయిర్‌టెల్ 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. మరో ప్రైవేటు టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా మాత్రం 5జి సేవలను ప్రారంభించే విషయంలో ఇంకా ముందడుగు వేయలేదు. బిఎస్ఎన్ఎల్ ఈ విషయంలో చాలా దూరంలో ఉంది. తాజాగా టెలికం నియంత్రన్ సంస్థ ట్రాయ్, 5జి ఎకోసిస్టమ్‌కు మారేందుకు తీసుకోవాల్సి న చర్యలపై సంప్రదింపుల పత్రాన్ని జారీచేసింది. దీనిపై జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. 2జి/3జి సేవలను పూర్తిగా మూసివేయాలని ఇందుకోసం ప్రభుత్వమే విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని జియో ట్రాయ్‌కు తెలిపింది. అప్పుడు 4జి,5జి సర్వీసులకు వినియోగదారులుఏ మారతారని అభిప్రాయం వ్యక్తం చేసింది. అనవసర నెట్‌వర్క్ వినియోగ భారమూ తగ్గుతుందని పేర్కొంది. దేశంలో 4జి, 5జి అందుబాటులో ఉన్నా, ఇప్పటికీ పాతకాలపు టెక్నాలజీ అయిన 2జి నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తోందని తెలిపింది. ఇది 5జి వృద్ధికి విఘాతమని అభిప్రాయపడింది. ఎయిర్‌టెల్ మాత్రం దీనిపై తన స్పందనను తెలియచేయలేదు. వయోవృద్ధులు, పేదలు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. వీరంతా 4జి లేదా 5జికి మారాలంటే అందుకు తగిన హ్యాండ్ సెట్ కొనుగోలు చేయాలి. ఇందుకోసం కనీసం బడ్జెట్ రూ.5 వేలపైనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే 2జి, 3జి సర్వీసుల మూసివేత సాధ్యమవుతుంది. దీనికి పరిష్కారాన్ని వొడాఫోన్ తన అభిప్రాయంలో భాగంగా తెలియచేసింది. హ్యాడ్ సెట్ కొనుగోలుకు రాయితీ ఇవ్వాలని ప్రతిపాదించింది. అప్పుడే కొత్త టెక్నాలజీని అందుకోవడం సాధ్యమవుతుందని తెలిపింది. రాయితీ కోసం యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ అండ్‌ను వినియోగించాలని కోరింది. ప్రస్తుతం రూ.77,133 కోట్ల మేర యూఎస్ఓఎఫ్ కార్పస్ ఉంది.



# బజాజ్ ఫిన్‌సెర్వ్ నికరలాభం రూ.2158 కోట్లు

**ముంబై, జనవరి 30:** బజాజ్ ఫిన్‌సెర్వ్ మూడో త్రైమాసికంలో 22శాతం నికరలాభాలను పెంచుకోగలిగింది. డిసెంబరు చివరినాటికి ముగిసే మూడునెలల కాలానికిగాను 2158 కోట్ల నికరలాభం ఆర్జించింది. విభిన్నరంగాలకు ఆర్థికసేవలు విస్తరించిన ఈ గ్రూప్ ఏడాది క్రితం ఇదే కాలంలో 1782 కోట్లు ఆర్జించింది. కంపెనీ మొత్తం రాబడులు 29,038 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది ఇదే కాలంలో 21,755 కోట్ల నుంచి గణనీయంగా పెరిగినట్లు బజాజ్ ఫిన్‌సెర్వ్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. ఇక త్రైమాసికంలో వడ్డీ రాబడులు కూడా 10,430 కోట్ల నుంచి 13,922 కోట్లకు పెరిగాయి. కంపెనీ మొత్తం ఖర్చులు కూడా 23,609 కోట్లకు పెరిగాయి. ఈ త్రైమాసికంలో కంపెనీ అనుబంధ సంస్థ బజాజ్ అలయంజ్ లైఫ్ కంపెనీ వాటాదారుల లాభాలు రూ.108 కోట్లుగా అంచనా వేసింది. అంతకుముందున్న రూ.81 కోట్ల నుంచి 33శాతం పెంచుకోగలిగింది. భీమాయేతర విభాగం బజాజ్ అలయంజ్ జనరల్ బీమా నికరలాభం రూ.281 కోట్ల వద్దనే ఉంది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.278 కోట్లు కాగా స్వల్పంగా పెరిగింది.




# వాణిజ్యం

# ట్రాయ్ ఛైర్మన్‌గా రైల్వే బోర్డు మాజీ చీఫ్

**న్యూఢిల్లీ, జనవరి 30:** టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఛైర్మన్‌గా అనిల్ కుమార్ లాహోటీ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఇంతకుముందు భారతీయ రైల్వే బోర్డు చీఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. పిడి వాఘేలా పదవీ కాలం ముగియడంతో గత నాలుగు నెలలుగా ట్రాయ్ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. ఆ స్థానంలో ఈ నియామకం జరిగింది. 65 యేళ్ల వయసు వచ్చేవరకు, లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అనిల్ కుమార్ లాహోటీ ట్రాయ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. అనిల్ కుమార్ నియామకంపై ఇండస్ట్రీస్ బాడీ సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ హర్షం వ్యక్తం చేశారు. దేశీయ టెలికం రంగం వృద్ధికి ఇలాంటి అనుభవమైన వ్యక్తుల మార్గదర్శకం అవసరమన్నారు.

# అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ లిస్టింగ్ ర్యాలీ..

**ముంబై, జనవరి 30:** అడిసిటివ్ లెర్నింగ్ టెక్నాలజీ ఐపిఒ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు ఏకంగా 121 శాతం ప్రీమియం రేటు రూ.310 వద్ద ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడింది. దీనికి తోడు జాబితా అయిన కొద్దిసేపటికే స్టాక్ రూ.320 స్థాయికి పెరిగింది. దీంతో ఐపిఒలో షేర్లను పొందిన పెట్టుబడిదారులు ఒక్కో షేరుపై రూ.180 లాభాన్ని తొలిరోజే అందుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంలో మునిగిపోయారు. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో షేర్ ప్రైస్ బ్యాండ్ రేటును రూ.133-140గా నిర్ణయించింది. జనవరి 19న రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైన ఐపిఒ జనవరి 24న క్లోజ్ చేయబడింది. కంపెనీ ఈ ఐపిఒ నుంచి రూ.60.16 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 41.37లక్షల తాజా ఈక్విటీ షేర్లతో పాటు 1.6 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో పెట్టుబడిదారులకు విక్రయించింది. కంపెనీఐపిఒలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులకోసం లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన పెట్టుబడిదారులు కనీసం పెట్టుబడిగా రూ.1.40 లక్షలు పెట్టుబడిగాపెట్టారు. అదే సమయంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.16.69 కోట్లను సమీకరించింది.

# అదానీ టోటల్‌గ్యాస్ నికరలాభం వృద్ధి

**ముంబై, జనవరి 30:** అదానీ గ్రూప్‌లోని అదానీ టోటల్ గ్యాస్ నికరలాభం 17.61శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో రాబడులు కూడా అంచనాలను అధిగమించాయి. లాభాలు 176.64కోట్లకు నమోదు అయ్యాయి. గతఏడాది ఇదేకాలంలో 150.19 కోట్లుగా ఉంది. రాబడులు 4.9శాతం పెరిగి రూ.1156.1 కోట్లుగా నమోదయ్యాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న నిర్వహణ లాభాలు 25.3శాతం పెరిగి రూ.288 కోట్లకు పెరిగాయి. మార్జిన్ సైతం 411 బేసిస్‌పాయింట్లు పెరిగింది. 20.79 శాతం నుంచి 24.91శాతంగా నమోదయింది. నికరలాభం 17.61శాతం పెరిగి రూ.176.64 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఎక్ఛేంజీలకు నివేదికిచ్చింది. కంపెనీ మొత్తం సిఎన్జీ స్టేషన్లు 505 కి పెంచింది. కొత్తగా 45 సిఎన్జీ స్టేషన్లను ప్రారంభించింది. మొత్తం పిఎన్‌జి హోం కస్టమర్లు 7.79 లక్షలకు పెరిగారు. కొత్తగా 74,501 డొమెస్టిక్ కనెక్షన్లు వచ్చాయి. పారిశ్రామిక కమర్షియల్ పిఎన్జీ కనెక్షన్లు 8071 కోట్లకు పెరిగాయి. కొత్తగా 636 మంది కస్టమర్లు వచ్చినట్లు కంపెనీ వివరించింది.సిఎన్‌జి, పిఎన్‌జి సమిష్టిగా 13శాతం పెరిగి రోజుకు 633 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు పెరిగినట్లు తేలింది. కంపెనీ ఇప్పటివరకూ 11,712 అంగుళాల నిడివి ఉన్న కిలో మీటర్ల ఉక్కుపైపులైన్‌నిర్మాణం పూర్తిచేసింది. అదానీ టోటల్‌గ్యాస్ ఎక్ఛేంజీల్లో 0.94శాతం దిగువన ముగిసాయి. అంతకుముందు బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1.16 శాతంగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.